SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్ర పవిత్ర వారపత్రిక
చందా వివరాలు

	విశాఖపట్నం ద్వారా రు. పై.	పోస్టు ద్వారా రు. పై.
సంవత్సర చందా	20-80	26-00
అర్ధ సంవత్సరం	10-40	13-00
మూడు నెలలకు	5-20	6-50
విడి ప్రతి	0-40	

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARARAO

మధుకర్యాలకు కావలసిన అన్నిరకమైన పట్టు చీరలకు ప్రసిద్ధి చెందిన వస్త్రాలయాలు
మెహర్ హౌస్ షాపు, నీలాదురోడ్డు - విజయవాడ-2. PHONE 5048
మాజేటి రామ మోహనరావు, మెయిన్ బజార్, విజయవాడ-1. PHONE 6322

ఉదయం ** విజయవాడ బుధవారం 29-4-1970 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 57 సంచిక 28 6 పుటలు 12 పైసలు

చైనా ఉపగ్రహప్రయోగం దృష్ట్యా భారతరోదసీ పరిశోధనలో మార్పు

వేగంగా కార్యక్రమం అమలుకు ఆలోచన: రక్షణమంత్రి వెల్లడి

4 లేక 5 ఏళ్లలో నిమ్నస్థాయి కక్ష్యలోకి ఉపగ్రహాన్ని ప్రయోగించగలమని ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:

చైనా ఉపగ్రహాన్ని ప్రయోగించిన దృష్ట్యా, భారత్ తన రోదసీ కార్యక్రమాన్ని పునస్సమీక్ష చేయవలసివున్నదని, భారత్ తన స్వంత శాస్త్రవేత్తలు, సాంకేతికజ్ఞులతో అణు, రోదసీ సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవలసివున్నదని, రక్షణమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు లోక్‌సభలో ప్రకటించారు. అయితే అణుబాంబును తయారుచేసే కార్యక్రమం మాత్రం లేదని ఆయన స్పష్టం చేశారు

చైనా తన ప్రథమ ఉపగ్రహాన్ని ప్రయోగించడం పైన, భారత భద్రత మీద దాని ప్రభావం పైన ప్రజల పెట్టబడిన సావధాన తీర్మానానికి బదులుగా శ్రీ స్వరన్ సింగ్ ఒక ప్రకటన చేస్తూ రోదసీ కార్యక్రమాన్ని ఎంత వేగంగా పెంపొందించవచ్చునన్న విషయమై ప్రభుత్వం పునఃపరిశీలించగలదని చెప్పారు.

కొన్ని మెరుగులు చేస్తే చైనా ఉపగ్రహం రహదార్ల వ్యవస్థ, మిసైల్స్ ప్రయోగ కేంద్రాలు మున్నగు వాటిని గురించిగూడా చారం సేకరించే శక్తి కలిగి వుంటుందని ఆయన అన్నారు.

భారత ప్రభుత్వానికి ఇదివరకే ఒక రోదసీ కార్యక్రమం కలదని కొన్ని సంవత్సరాలుగా ఆ కార్యక్రమం నిర్వహిస్తున్నదని ఆయన చెప్పారు. ప్రస్తుత కార్యక్రమం ప్రకారం ప్రభుత్వం నాలుగు లేక అయిదేళ్ల తక్కువ స్థాయి కక్ష్యలోకి విజ్ఞాన శాస్త్ర సంబంధమైన ఉపగ్రహాన్ని ప్రయోగించగలదని ఆయన తెలిపారు. ఒకసారి మనుషుల వ్యవస్థను రూపొందించగలిగినప్పుడు పెద్ద రాకెట్లను తయారు చేసి రెండవ దశలోకి వెళ్లడం సాధ్యం కాగలదని ఆయన అన్నారు.

చైనాకు ఎర్రధరకం మిసైల్సు వున్నట్లు ఇదివరకే సభకు తెలియచేయడం జరిగిందని ఇప్పుడు చైనా 173 కిలోగ్రాముల బరువుగల ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రయోగించడంవల్ల వేల మైళ్ళ దూరం దాటి ఖండాంతర వేధులను సయితం పెద్ద రాకెట్ ఇంజన్లు చైనా లభిస్తున్నట్లు చేయగలదని స్పష్టమవుతున్నదని ఆయన అన్నారు.

ఉపగ్రహాన్ని గురించి మరింతగా వివరాలు తెలిస్తేనే గాని పరిస్థితి సమగ్రంగా మదింపు చేయడం సాధ్యం కాదు. అయితే చైనా ఖండాంతర వేధులను ప్రయోగించగల శక్తిని చేరుకొంటున్నదన్న విషయం మాత్రం నిస్సందేహం. వీటినిబట్టి లిన్‌పియావో రచించిన తంగాలక్ష్యాన్ని చేరుకొనేట్టు ప్రయోగించడంలో వారిశక్తి నిమాత్రం ఇంకానిరూపించుకొనలేదు; అని రక్షణమంత్రి అన్నారు.

ఇద్దరు పార్లమెంటు సభ్యులకు జైలుశిక్ష

ఉంటనగరాలలో నిషేధం ఉత్తర్వుల ఉల్లంఘన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 28: హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలలో నిషేధాజ్ఞలను ఉల్లంఘించి సత్యాగ్రహానికి పాల్పడ్డారని పార్లమెంటు సభ్యులు శ్రీ ఆర్. రామేశ్వరరావు, శ్రీ ఆర్. సురేంద్ర రెడ్డి సహా 22 మందిని నేటి ఉదయం 10-30 గంటలకు అరెస్టు చేశారు.

సత్యాగ్రహం ప్రారంభించి నేటికి రెండవ రోజు, ప్రత్యేక రాష్ట్ర సాధనకోసం తెలంగాణా ప్రజాసమితి ప్రారంభించిన ఈ సత్యాగ్రహం నేడు ప్రశాంతంగా 15 నిమిషాలలో ముగిసింది.

అరెస్టు పార్లమెంటు సభ్యులను పుష్పా హాస్పిటల్‌కు తరలించి వారిని విడుదల చేశారు.

రవీంద్ర భారతి సామాజిక హాలులోనుంచి సత్యాగ్రహం బృందం బయలుదేరింది. పోలీసులు గాంధీ విగ్రహానికి 50 గజాల దూరంలో వలయం చేసుకున్నారు. పోలీసులతో సత్యాగ్రహులు గాంధీ విగ్రహంవద్దకు వెళ్లి పూల మాలలు వేశారు. తెలంగాణా నినాదాలు చేశారు. పోలీసు వ్యతిరేక నినాదాలు

(మిగతా 8 కాలంలో

పొద్దువాకలో హత్య పైదర్యాప్తు: పోలీసు ఉన్నతాధికారులరాక

నేరస్థుల ఆచూకీని తెలుసుకోడానికి హైదరాబాద్ నుంచి కుక్కలు రప్పింపు

గుడివాడ, ఏప్రిల్ 28: కైకలూరు తాలూకా ప్రొద్దువాక గ్రామంలో జరిగిన భూస్వామి హత్య, దోపిడీ సందర్భంగా దర్యాప్తు నకుగాను హైదరాబాద్ నుంచి మూడు పోలీసు కుక్కలను రప్పించారు. సమీప గ్రామాలలో కొంతమందిని ఆ కుక్కలు అనుమానించి నట్లు అధికారవర్గాలద్వారా తెలుస్తోంది. కృష్ణా, గుంటూరు జిల్లాల పోలీసు సమావేశం పెంచుతున్నట్లు ఆ ప్రాంతమంతా పరిశీలించి వచ్చారు.

తూర్పుప్రాంతం డి. ఐ. జి. శ్రీ కృష్ణమూర్తి కార్యాలయం అక్కడ మకాం చేసివున్నారు. రేపు ఉదయం సి. ఐ. డి. డి. ఐ. జి. అక్కడికి చేరుకొంటారు. గుడివాడ, బందరు, కైకలూరు తాలూకాల గ్రామాలలో పోలీసులు గస్తీతిరుగుతూ నక్సలైట్ల కదలికను గురించి వివరిస్తూ ప్రజలు అప్రమత్తంగా వుండ వలసిందిగా హెచ్చరిస్తున్నారు. (స్వ. వి)

రాష్ట్రపతి సిక్కిం పర్యటన రద్దు

తంపు, ఏప్రిల్ 28: రాష్ట్రపతి శ్రీ గిరి సిక్కింపర్యటనను రద్దు చేసుకున్నారు.

చాము సిక్కిం పర్యటన రద్దు చేసుకున్నట్లు ఒక సందేశంతో రాష్ట్రపతి సిక్కిమ్ చోగ్యాల్‌కు తెలియజేశారు.

లక్నో వద్ద రైలు ప్రమాదం

ఇద్దరి మృతి

లక్నో, ఏప్రిల్ 28: నేడిక్కడ చర్బాగ్ రైల్వే యార్డులో బఠాని-కాన్పూర్ ప్యాసింజర్ రైలు, కాన్పూర్-సీతాపూర్ ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొని ఇద్దరు మరణించారు.

ఇద్దరు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు.

రెండు రైళ్లు ఒకే మార్గంలో నెమ్మదిగా నున్నందుగా ఈ ప్రమాదం జరిగింది. రెండు బోగీలు తిరుగబడిపోయినవి. ఒకటి పట్టాలు తప్పింది. భద్రపరుచు కాన్పూర్-లఖ్‌నవ్ రైలు ఇంజన్ కూడా పట్టాలు తప్పింది.

రాష్ట్రపతికి, భూటాన్ రాజుకు కొద్దిలో తప్పిన ఘోరప్రమాదం

భూటాన్-పశ్చిమబెంగాల్ పరిహద్దుకు కారులో వస్తుండగా బండదొర్లి పడినవైనం: వెనుకకారులోవున్న జర్నలిస్టు మృతి

తిపు, ఏప్రిల్ 28:

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, భూటాన్ రాజు నేడు కొద్దిలో ప్రాణాపాయం తప్పించుకున్నారు. భూటాన్ - పశ్చిమ బెంగాల్ పరిహద్దులోవున్న ఫుంత్‌బోలింగ్‌కు వారు కారులో వస్తుండగా బాట పక్కనున్న కొండమీద నుంచి రెండు టన్నుల బరువుగల రాతిబండ క్రిందికి దొర్లి పడింది.

రాష్ట్రపతి, భూటాన్ రాజు వున్నకారు రోడ్డుపై ఒక చోటుదాటిన కొద్దిసేపటికి ఆబండదొర్లి క్రింద పడింది. ఆకారు వెనుక వున్న వాహనాల్లో ఇద్దరు పత్రికా రచయితలున్న వాహనంపై ఆ బండరాయి పడడంతో, ఒక పత్రికా రచయిత ప్రాణం కోల్పోవడం జరిగింది.

ఫుంత్‌షోలింగ్‌కు అరవై కిలోమీటర్ల దూరంలో ఈ ప్రమాదం జరిగింది.

భూటాన్ సందర్శన పూర్తి చేసుకున్న అనంతరం, గాంగ్‌టాగ్‌కుగాని, సిలో వద్దకు వెళ్లడానికి విమానంలో వెళ్లడానికి వాతావరణం సరిగాలేనందున, రాష్ట్రపతి కారులో బయలుదేరారు. భూటాన్ పశ్చిమ బెంగాల్ పరిహద్దును చేరడానికి 180 కిలోమీటర్ల దూరం కొండరోడ్లపై ప్రయాణించవలసి వున్నది. సిక్కింలో రెండురోజులపాటు అధికార పూర్వకంగా పర్యటించడానికిగాను, శ్రీ గిరి నిన్న సిక్కిం వెళ్ళవలసి వున్నది.

రాష్ట్రపతి, భూటాన్‌రాజుల కారు వెళ్లిన కొద్ది క్షణాలలోనే బండరాయి దొర్లికొంటూ వచ్చి వెనుకవున్న జీపులో సమాచార భారతి (పిటిఐ) వార్తాసంస్థ విలేకరి శ్రీ పంకజశర్మ తలపై దబీలున పడింది. శ్రీ శర్మ అక్కడి కక్కడే ప్రాణాలు వదిలాయి. భారతీయ సైనిక వైద్యులు అతడిని బ్రతికించడానికి విఫలయత్నం చేశారు.

అదే జీపులో శ్రీ శర్మ వెనుక కూర్చున్న ఆకాశవాణి విలేకరి శ్రీ మెహర్‌సింగ్ వెంటనే వాసిలో ప్రమాదాన్ని అప్రమత్తంచేశారు. ఆయన చేతికిమాత్రం దెబ్బలు తగిలాయి.

ఈ సంఘటన ఫుంత్‌షోలింగ్‌కు తూర్పుగా 50 కిలోమీటర్ల దూరంలో జరిగింది.

భూటాన్ పరిహద్దులో రాష్ట్రపతికి, ఆయన బృందానికి వీడ్కోలు ఇవ్వడానికి భూటాన్ రాజు కూడా శ్రీ గిరివెంట వచ్చారు. థిరిపూల్‌లోభూటాన్ మహారాణి, వారి ఇద్దరు కుమార్తెలు రాజమాత, కేబినెట్ మంత్రులు శ్రీ గిరికి వీడ్కోలు చెప్పారు.

రాష్ట్రపతి బృందం 180 కిలోమీటర్ల దూరంలో థింపూనుంచి ఫంత్‌షోలింగ్ చేరుకోడానికి దాదాపు 9 గంటలు పట్టింది. మంచువల్ల, మబ్బులవల్ల దారి సరిగ్గా కన్పించలేదు. దినికి తోడు పర్వతాలమీద పంకొట్టేటంకర ఇరుకుదారిలో కొండరాళ్లు దొర్లి పడడం మొదలయిన వాటివల్ల కూడా ప్రయాణం ఆలస్యం అయింది.

శ్రీ పంకజశర్మ మృతి పట్ల సంతాపం వ్యక్తంచేస్తూ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడు సమాచార భారతికి ఒక సందేశం పంపారు.

శ్రీ శర్మ మృతికి పట్ల భూటాన్‌రాజు తీవ్రదుఃఖం వ్యక్తం చేశారు. థింపూ, ఫంత్‌షోలింగ్ రహదారిలో ఇలాంటి ప్రమాదం జరగడం ఇదే మొదటిసారి అని ఆయన అన్నారు.

లోకసభలో గందరగోళం

చైనా ఉపగ్రహ ప్రయోగంపై చర్చలో సభ్యులమధ్య తీవ్ర వాగ్వివాదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:

చైనా ఉపగ్రహంప్రయోగించినందుకు ఆదేశాన్ని అభినందించాలని మితవాద కమ్యూనిస్టు సభ్యుడొకరు సూచించినపుడు నేడు లోక్‌సభలో తీవ్ర వాగ్వివాదం జరిగింది.

అణ్యస్త్ర వ్యాప్తి నిరోధం ఒప్పందంపై సంతకం చేయరాదని భారత విధానం నిర్ణయం తీసుకోవడమే, దానికిపూనుం కట్టుబడి వున్నామని శ్రీ స్వరన్‌సింగ్ ఎస్. ఎస్. పి. సభ్యుడు, జార్జి, ఫెర్నాండెజ్‌కు హామీ ఇస్తూనే, గందరగోళ సభలో తీవ్ర గందరగోళం జరిగింది.

ఉపగ్రహాన్ని ప్రయోగించిన మొదటి ఆసియా దేశంగా చైనాను భారత అభినందించడం అని మితవాద కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ రామ్‌అవతార్ శాస్త్రి ప్రశ్నించగా హార్కిష్ణ్ సింగ్ సురజిత్ కమ్యూనిస్టు సభ్యులు, పార్టీ ధ్యానాలు చేశారు, సంస్థా కాంగ్రెస్, స్వతంత్ర జనసంఘ సభ్యులు సిగ్గు, సిగ్గు అని అరిచారు.

ఈ ప్రతిపక్షాల మధ్య కొంతసేపు తీవ్ర వాగ్వివాదం జరిగింది. గందరగోళంలో ఏమీ వినిపించలేదు. సభ్యులు తమ స్థానాలు వదలి లేచి నిలబడి ఒకరిపై ఒకరు చేతులు పూపుతూ కేకలు వేసుకున్నారు.

అధ్యక్షులు ఎర్రుపరుచుకుని తలఎద్దారు. ఒక-దశలో కమ్యూనిస్టు ప్రతినిధి ఒకరు సంస్థా కాంగ్రెస్ సభ్యులు శ్రీ ఎస్. ఎ. పి. నాయుకుడును అమెరికన్ ఏజంట్ గా వర్ణించడం వివాదానికి దారితీసింది.

పి. ఎస్. పి. వర్గం నాయకుడు శ్రీ ఎస్. ఎస్. ద్వివేది-మాట్లాడుతూ చైనాను అభినందించాలని శ్రీ రామ్ అవతార్‌శాస్త్రి చేసిన సూచన దేశాలలో అపోహలు దారితీయగలదని అన్నారు.

సరిహద్దు సమస్యపై భారత్‌కు చైనాకు విభేదాలు కలవని శ్రీ శాస్త్రి అంగీకరిస్తూ, కాని ఉపగ్రహాన్ని ప్రయోగించిన మొదటి ఆసియన్ దేశంగా దానిని అభినందించవలసి వస్తుందన్నారు.

సభాపతి శ్రీ జి. ఎస్. ధిల్లాన్ మాట్లాడుతూ సావధాన తీర్మానం చైనా ఉపగ్రహ ప్రయోగంవల్ల భారత్ భద్రతపై కలిగే ప్రభావానికి సంబంధించినది మాత్రమే అని, సభకు శ్రీ శాస్త్రి ప్రశ్నకు దీనితో సంబంధంలేదని అన్నారు.

శ్రీ ఇంద్రజిత్ గుప్తా (సి. పి. ఎం.) ప్రసంగిస్తూ చైనా రిజర్వ్‌డ్ సంతాన్ని అభినందించారు.

శ్రీ ధిల్లాన్: సమస్య భారత్ రక్షణను గురించి మాత్రం ఆందోళన చెందుతున్నారు.

ప్రశ్న వేయబడిన శ్రీ శాస్త్రి గిల్ హక్కును ఆమోదించడం జరగలేదు.

శ్రీ జ్యోతిర్మయిబసు, శ్రీ ఆర్. ఉమానాథ్ (అ. క.) శ్రీ ఇంద్రజిత్‌గుప్తా, శ్రీ అపారు సంభావి (మి. క.) తెలిపిన సవరణలను మితవాద కమ్యూనిస్టు నాయకులు శ్రీ పి. డి. మునుశ్రీ గట్టిగా వ్యతిరేకించగా, సభాపతి వాటిని లెక్క చేయలేదు.

సంస్థా కాంగ్రెస్, స్వతంత్ర, జనసంఘ సభ్యులు శ్రీ శాస్త్రి ప్రశ్నకు అభ్యంతరం తెలిపారు. దానిని సభా కార్యక్రమం రికార్డు నుంచి తొలగించాలని శ్రీ హుకామ్ చంద్ కచారి (జ. సం.) కోరారు.

శ్రీ కరణ్‌సింగ్, శ్రీ ఎస్. కె. పి. పాట్రో, శ్రీ పి. కె. మహమ్మద్ (కేరళ కాంగ్రెస్, కమ్యూనిస్టులలో పాల్గొన్నారు. తరువాత ఎరకు ఈ వాగ్వివాదం వ. సాగింది.

ఈ విషయం మీద మీరు చైనాను అభినందించడం అనేదాన్ని మేము తప్పుగా అంచనా వేస్తున్నారు. గౌరవం దారి అని శ్రీ రణధీర్ సింగ్ కేకలు వేశారు.

శ్రీ స్వరన్‌సింగ్ జోక్యం చేసుకుంటూ, చర్చలో రాజకీయ విశ్వాసాల ప్రాముఖ్యం సంపాదకత్వాన్ని సమర్థించడమే పార్టీ వారు

రాష్ట్రపతి సిక్కిం పర్యటన రద్దు

తంపు, ఏప్రిల్ 28: రాష్ట్రపతి శ్రీ గిరి సిక్కింపర్యటనను రద్దు చేసుకున్నారు.

చాము సిక్కిం పర్యటన రద్దు చేసుకున్నట్లు ఒక సందేశంతో రాష్ట్రపతి సిక్కిమ్ చోగ్యాల్‌కు తెలియజేశారు.

గుజరాతగవర్నరుపై పరోక్షపు ఒత్తిడి

లోక్‌సభలో మొరార్జీదేశాయి ఆరోపణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:

గుజరాత్‌లో మధ్యంతర ఎన్నికలు అవసరం లేదని, కేంద్ర మంత్రివర్గం అంతరంగిక వ్యవహారాల సంఘం నిన్న చేసిన నిర్ణయాలను వ్యవస్థా కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు శ్రీ మొరార్జీదేశాయి. ఆయన పార్టీ సహచరులు నేడు లోక్‌సభలో తీవ్ర అభ్యంతరం తెలిపారు.

ఇష్టాగోష్ఠిగా లేదా పరోక్ష విధంగా జరిగిన ఈ నిర్ణయానికి ప్రచారం ఇవ్వడం ద్వారా, మధ్యంతర ఎన్నికలను నిషేధిస్తూ చేయకుండా గుజరాత్ గవర్నర్‌పై ఒత్తిడి తీసుకు రావడం జరుగుతున్నదని శ్రీ దేశాయ్ నిందించారు. ఈ పద్ధతి ఏ విధంగా రద్దుచేయబడుతుందని ఆయన దేశీయాంగ మంత్రిని ప్రశ్నించారు.

ఈ నియమాన్ని మొదట ప్రతిపాదించిన వ్యవస్థా కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ రామ్‌సుభాగ్‌సింగ్ పార్టీలాడుతూ, పై నిర్ణయానికి సంబంధించిన వార్తల ప్రచురణకు ఏలు కల్పించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం గుజరాత్‌లో పార్టీ పిరాయింపులను ప్రోత్సహిస్తున్నదని ఆరోపించారు.

ఐ.సి.ఎస్. అధికారుల ప్రత్యేక సౌకర్యాల రద్దు బిల్లు: లోక సభలో ఓటమి: తగు మెజారిటీ రాని కారణం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28 ఐ. సి. ఎస్. అధికారుల ప్రత్యేక సౌకర్యాలను రద్దుచేయాలని కోరుతూ ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ సింధుల తీసుకొచ్చిన ప్రతిపాదించిన బిల్లును పరిశీలనకు తీసుకొనడానికి లోక్‌సభ నేడు నిరాకరించింది.

ప్రభుత్వ పక్షి సభ్యులు కూడా ఈ బిల్లును బలపరిచినప్పటికి అవసరమైన మెజారిటి లభించనందున బిల్లు వీగిపోయింది.

ఈ బిల్లును పరిశీలించాలనే విషయమై వోటింగు జరుగగా అనుకూలంగా 21 వోట్లు మాత్రమే లభించాయి. రాజ్యాంగ సవరణలు ఉద్దేశించిన బిల్లులకు కనీసం 262 వోట్లు రావలసివుంది. ఈ బిల్లుకు 21 మంది సభ్యులు వ్యతిరేకంగా వోటు చేశారు. ఒక సభ్యుడు వోటింగులో పాల్గొనలేదు.

జనసంఘం, కమ్యూనిస్టుల స్థానాలు బాలపరికు ఖాళీగానే వున్నాయి.

ఒంగోలు జిల్లా కాంగ్రెస్ కమిటీ

శ్రీ వి. సి. కేశవరావు అధ్యక్షతన ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

మార్కాపురం, ఏప్రిల్ 28: ఒంగోలు జిల్లాకు శ్రీ వి. సి. కేశవరావు (ఎం.ఎల్.ఏ) అధ్యక్షతన జిల్లాకమిటీ ఈరోజు ఇక్కడ ఏర్పాటు చేశారు.

ఒంగోలుజిల్లా రాజకీయ మహాసభలకు హాజరైన జిల్లాప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

శ్రీ రంగస్వామిరెడ్డి (ఉపాధ్యక్షులు), శ్రీ వి. బలరామిరెడ్డి (శ్రీ పిచ్చయ్యచౌదరి (కార్యదర్శులు), శ్రీలక్ష్మీనారాయణ (ఖజాంచి).

ఇంకా కొంతమంది సభ్యులను కూడా ఎన్నుకోడానికి తీర్మానించారు.

ఆశించారు.

ఒంగోలుజిల్లా ఒక ప్రత్యేక ప్రాంతంగా గాక, భారతదేశంలో ఒక భాగంగా సమస్త భారతావని అభివృద్ధికి కృషిచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అలాగే దేశంలోని ప్రతి అంగుళంభూమి కూడా దేశంలో ఒక భాగమన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో విచిత్ర పరిణామాలు జరిగాయని ఆయన పేర్కొన్నారు. తాము, శ్రీ కామరాజు ఆంధ్ర ప్రాంతానికి వచ్చి, శ్రీ బ్రహ్మానంద రెడ్డితో ఆయన తమ పదవికి రాజీనామా చేస్తే, తెలంగాణా ప్రాంతం వ్యక్తిని ముఖ్యమంత్రిగా చేయాలని నిర్ణయించామన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకోసం ఎలాంటి త్యాగమైనా చేయాలి

ఒంగోలుజిల్లా ప్రథమ రాజకీయ మహాసభలో సంస్థాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

మార్కాపురం, ఏప్రిల్ 28:

ప్రజాస్వామ్యం మన దేహంలో ఒక భాగమైంది. మన రక్తంలో జీర్ణించుకుపోయింది. అందువల్ల దానిని పరిరక్షించుకోడానికి ఎంతటి త్యాగాన్నయినా చేయడానికి మనం సిద్ధంగా వుండాలి అని అఖిల భారత కాంగ్రెసు (సంస్థ) అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప ఈ నాడు ఇక్కడ జరిగిన ఒంగోలు జిల్లా ప్రప్రథమ రాజకీయ మహాసభలో ఉద్బోధించారు.

శ్రీ నీలం సంజీవరెడ్డి సభికులధ్యక్షత వహించారు.

అఖిల భారత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సిద్ధేశ్వరి పెంకలు శ్రీ ఎం. ఎ. ప్రారంభం చేశారు.

హైదరాబాద్ నుండి (శ్రీ జి. పి. కొండయ్య (శ్రీమతి ఇందిరాగాంధి అంతరాత్మ వర్గం సంపాదకత్వాన్ని నడిపించబడే పార్టి వారు

సమితిక ప్రజాతంత్రతకు శ్రీ నిజలింగప్ప ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ నిజలింగప్ప తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

ప్రజాస్వామ్య హక్కులను హరించిందుకు శ్రీమతి ఇందిరాగాంధి అంతరాత్మ వర్గం దేశపురోభివృద్ధికి దోహదం కాగలదని ఆయన అది నిత్యశుద్ధిలోకూడా సిద్ధాంతం కాదని, కేవలం అవకాశవాదమని ఖండిస్తున్నారని అన్నారు.

(తరువాత ఇందిరాగాంధి అధికారాన్ని హస్తగతం చేసుకోవడానికి పూనుకొన్నారని, కాంగ్రెసు అధ్యక్షుడు (పదాని చేతిలో ఉండాలని తాము భావించారు. కాని తాను అందుకు అంగీకరించలేదన్నారు. (పదాని కాంగ్రెసు అధ్యక్షుని గుర్తిస్తే ఉండాలని భావించామన్నారు. ఎందుకంటే (పదాని కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడే నిర్ణయించబడింది. కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు కాంగ్రెసు నిర్ణయిస్తుంది అని ఆయన వివరించారు.

పార్టీ అధ్యక్షుడు కాంగ్రెసు నిర్ణయిస్తుంది అని ఆయన వివరించారు.

పంచాయితీఎన్నికల్లో ఇతర పార్టీలతో కలిసి పోటీ

రాష్ట్ర సంస్థా కాంగ్రెస్ కార్యవర్గం నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

మార్కాపురం, ఏప్రిల్ 28: ఆంధ్ర రాష్ట్రకాంగ్రెసు (సంస్థ) కార్యవర్గం ఈరోజు మధ్యాహ్నం ఇక్కడ శ్రీ జి. పి. కొండయ్య అధ్యక్షతన సమావేశమై, స్థానిక సంస్థ సమావేశమై, తుదినిర్ణయం తీసుకోవాలని తీర్మానించారు.

అలాగే పంచాయితీ ఎన్నికలలో కూడా పార్టీ బలంగా ఉన్నదని భావించే ప్రాంతాలలో పార్టీతరపునే పోటీచేస్తూ, ఇతర ప్రాంతాలలో ప్రజాస్వామ్యపార్టీలతో కలిసి పోటీ చేయాలని కూడా తీర్మానించారు.

ప్రత్యేక అహ్వానంపై శ్రీ నీలం సంజీవ రెడ్డి, శ్రీ నిజలింగప్ప ఈ సభకు హాజరైనారు.

జిల్లాకాంగ్రెసు కమిటీలు అధ్యక్షులపేర్లను సిఫార్సు చేసినమీదట రాష్ట్ర కమిటీత్వరలో సమావేశమై, తుదినిర్ణయం తీసుకోవలని తీర్మాని. చారు.

అలాగే రాష్ట్రకార్యవర్గం సమావేశమై, తుదినిర్ణయం తీసుకోవలని తీర్మాని. చారు.

(1 వ కాలం తరువాయి)

చేశారు. పోలీసులు వారిని నిర్బంధంలోకి తీసుకున్నారు.

సత్యాగ్రహం సత్యవేక్షిస్తూ తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షులు డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, మేయర్ ఎస్. లక్ష్మణనారాయణ, మునిసిపల్ కాంగ్రెసు పార్టీ (వేర్పాటు) నాయకుడు శ్రీ టి. గోవిందసింగ్‌లు అక్కడ ఉన్నారు.

శ్రీయుతులు గోటి, ధాకూర్ మనోహర్ ప్రసాద్ నరేన్‌సింగ్, రుంగ్రులు అరెస్టు అయిన వారిలోఉన్నట్లు తెలంగాణా ప్రజాసమితి వర్గాలు పేర్కొంటున్నారు.

శ్రీ జె. రామేశ్వరరావు, శ్రీ ఆర్. సురేంద్ర రెడ్డిలకు ఒక్కొక్కరికి నాలుగు రోజులు జైలుశిక్షను సిగిరిమే మేజిస్ట్రేటు విధించారు.

నిషేధాజ్ఞలను ఉల్లంఘించినందుకు ప్రజాసమితి సభ్యులు శ్రీ బాబూరావు నారి అయిదుగురికి నేడు వరం రోజులు జైలుశిక్షను మేజిస్ట్రేటు విధించారు.

ఈ ఆరుగురు సత్యాగ్రహులు రాష్ట్రపతి రోడ్డులో సత్యాగ్రహం చేశారు. నినాదాలు చేశారు.

వారిని అరెస్టుచేసి మెజిస్ట్రేటుముందు హాజరుపరచారు.

పంచాయితీఎన్నికల్లో ఇతర పార్టీలతో కలిసి పోటీ

రాష్ట్ర సంస్థా కాంగ్రెస్ కార్యవర్గం నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

మార్కాపురం, ఏప్రిల్ 28: ఆంధ్ర రాష్ట్రకాంగ్రెసు (సంస్థ) కార్యవర్గం ఈరోజు మధ్యాహ్నం ఇక్కడ శ్రీ జి. పి. కొండయ్య అధ్యక్షతన సమావేశమై, స్థానిక సంస్థ సమావేశమై, తుదినిర్ణయం తీసుకోవలని తీర్మాని. చారు.

అలాగే పంచాయితీ ఎన్నికలలో కూడా పార్టీ బలంగా ఉన్నదని భావించే ప్రాంతాలలో పార్టీతరపునే పోటీచేస్తూ, ఇతర ప్రాంతాలలో ప్రజాస్వామ్యపార్టీలతో కలిసి పోటీ చేయాలని కూడా తీర్మానించారు.

దక్షిణ రైల్వే

గుంతకల్లు డివిజన్

టెండరు నోటీసు నెం. 35

"గుంతకల్లు డివిజన్ నందు గల వివిధ పనులకు తేది 1—7—70 నుండి 30—6—1971 వరకు గల కాలమునందు సామగ్రి సప్లయి చేయుట, పనులు చేయుట వగైరా పీస్‌వర్క్ కాంట్రాక్టు" లకు సీలు వేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. వీటిని 23—5—70 తేది సా॥ 3—00 గం॥ వరకు అందుకొనబడి అదే దినము సా॥ 3—30 గంటలకు తెరువబడును.

టెండరు ఫారం ఖరీదు (తిరుగుబడు రాదు) క్రింద రు.5/— (ఐదు రూపాయలు మాత్రం) అను డివిజనల్ పే మాస్టర్, దక్షిణ రైల్వే, గుంతకల్లు వారికి లేక దక్షిణ రైల్వేపరి యే స్టేషన్‌మాస్టర్‌కుగాని చెల్లించి పొందిన రశీదును టెండరు ఫారముల నమ్మయికై పంపబడు దరఖాస్తునకు జతపర్చి పంపవలెను.

టెండరు ఫారములు 22—5—70 తేదీన సా॥ 3 గంటలవరకే జారీచేయబడును.

డివిజనల్ సూపరింటెండెంటు
(వర్క్స్)/గుంతకల్.

డి షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు ఫస్ట్ స్ట్రీట్ హౌస్, 4 వ ఫ్లోర్, దిన్‌షా వాచా రోడ్, బొంబాయి-1

పోర్టు బ్లయర్ / మద్రాస్

t.s.s. స్టేట్ ఆఫ్ బాంబే

పైన్నాళ ప్రయాణీకులలోను శ్రీవరకులలోను పోర్టుబ్లయర్‌నుండి 29-4-1970 తేదీ ఉ॥ 6—00 గంటలకు మద్రాసు చేరుకొనును. వారు రేవు చేరవలెనని ప్రయాణీకులు వారికుండి దింపబడుదురు.

పోర్టు బ్లయర్‌కు వెళ్లదలచిన ప్రయాణీకులకు, వారు మద్రాసు చేరినది మొదలు టిక్కెట్లు ఇవ్వబడును. వివరములకు:

విజయ్ట్లు!

కే.సి.వి. షేక్ మహమ్మద్ రాథర్ & కో,
41, లింగిచెట్టి వీధి, మద్రాసు-1.
ఫోన్:25756 (3 Lines) | తంతి: 'SHIPINDIA'

అద్దెకు యివ్వబడును

[illegible]
పోస్టు, అనంతపురం [illegible]
ఫోన్ 48o1.

జ్యోతిషము

ఇండ్ల, పేర్ల, వివాహాలకు గోత్రాలు [illegible] పొన్నజిలో రు. 3 లు [illegible] విద్వాన్ మునుమా వెంకట శాస్త్రి, పిఠాపురం, రాజమండ్రి-1.

హోయినవి

తిరుపతి బస్ స్టాండులో మా తాలూకా 14-4-70 తేదీ నం 00155 & 00156 లగ్జ గల కాకి—[illegible] రైల్వే టిక్కెట్లు 20—4—70 [illegible] ఖరీదు 50లు [illegible] జేసిన వారికి రు 50లు బహుమతి, ఖర్చులు ఇవ్వగలము.

G. H. Mathad C/O B Gudi
Gudi galli, Haveri Post.
Dharwar Dist Mysore State

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు

కొత్తగూడెం థర్మల్ స్కీం III దశ

టెండరు నోటీసుకు సవరణ

1970 ఏప్రిల్ 9 మరియు 10 తేదీలలో ప్రకటించిన టెండరు నోటీసుకు పాక్షికముగా ఈ క్రింది సవరణ చేయడమైనది.

నెం.	పని వివరణ
1.	రేగుంట—I వ క్వార్టరు నివాస గృహములు—2, యూనిట్లు, క్వార్టరు II నివాస గృహములు—2 యూనిట్లు, క్వార్టరు III నివాసగృహములు—2 యూనిట్లు నిర్మించుట.
2.	వందలూరు—II క్వార్టరు నివాస గృహములు—4 యూనిట్లు, III క్వార్టరు నివాస గృహము—1— యూనిట్ కడవయందు I క్వార్టరు 4 యూనిట్లు నిర్మించుట.
3.	రాయమారు II క్వార్టరు నివాస గృహములు 2 యూనిట్లు నిర్మించుట.
4.	హాస్పిటల—II వ క్వార్టరు నివాస గృహములు 2 యూనిట్లు నిర్మించుట.
5.	రేగుంట పెక్టర్ — వూడి — రేగుంట స్టేషనుల మధ్య 128/0 నుండి 133/0 కిలోమీటర్ల మధ్య డౌన్ లైన్ పై స్క్రీనింగు చేయుటకై 40 మిల్లి మీటర్ల పరిమాణం గల గ్రావెట్ రాతి కంకర నమ్మలు చేయుట.

టెండరు ఫారం ఖరీదు (తిరుగు బడరాదు) క్రింద ఒక్కొక్కటికి రు. 10/— (పది రూపాయలు మాత్రం) అను డివిజనల్ పే మాస్టర్, దక్షిణ రైల్వే, గుంతకల్లు వారికి లేక దక్షిణ రైల్వేపరి యే స్టేషన్‌మాస్టర్‌కుగాని చెల్లించి పొందిన రశీదును టెండరు ఫారముల నమ్మయికై పంపబడు దరఖాస్తునకు జతపర్చి పంపవలెను.

టెండరుఫారములు 19—5—1970 తేదీన సా॥ 3 గంటలవరకే జారీచేయబడును

డివిజనల్ సూపరింటెండెంటు (వర్క్స్)
గుంతకల్లు.

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు పాజెక్టు విభాగము

శ్రీశైలం ప్రాజెక్టు సర్కిల్ (సివిల్)

శ్రీశైలం డాం ఊస్టు, కర్నూలు జిల్లా

టెండరు నోటీసు నెం. 3/70-71

1. ఈ దిగువ సూచించిన పనికొరకు, సీలుచేసిన టెండర్లు K-2 ఫారములో, శ్రీశైలం ప్రాజెక్టు సర్కిలు (సివిల్) పబ్లిక్ హెల్త్ ఇంజనీరు వారి శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలో వారి కార్యాలయము నందు 27-5-70 సాయంత్రము 4-00 గంటల వరకు తీసుకొనబడును.

పని పేరు	ధరావత్తు	కాంట్రాక్టు కాల పరిమితి
శ్రీశైలం డామునందు 15 నుండి 18 వరకుగల బ్లాకులలో నీవాదుల నుండి 6.00 కి.మీ. లగాయ 20 అ. నగ్నం ఎ ప్రకారం రాతి కట్టడము.	రు. 11,360	4 మాసములు

2. టెండరు ఫారముల ఖరీదు రు. 30-90 (ముప్పది రూపాయల తొంభై పైసలు).

3. టెండరు ఫారములకు ధరఖాస్తులు మా పరిటెండెంటు ఇంజనీరు, శ్రీశైలం ప్రాజెక్టు సర్కిల్ (సివిల్) వారి పర్సనల్ అసిస్టెంటు, శ్రీశైలం డాము పబ్లిక్ వర్క్సు కర్నూలుజిల్లా ఆంధ్రప్రదేశ్ చిరునామాకు వంపవలెయును. టెండరు ఫారముల ఖరీదు (శ్రీశైలం ప్రాజెక్టు పే స్టేట్ బ్యాంకు లో ఇండియా బాంబే పేట Pay and accountes officer శ్రీశైలం ప్రాజెక్టు వారి ఖాతాకు డ్రాఫ్టుగా చెల్లించవలెను. డ్రాఫ్టును దరఖాస్తుతో పంపరాదు.

4. టెండరు ఫారములకు దరఖాస్తులు 14-5-70 తేదీ లోగా వంపు కొనవలెయును.

5. టెండరు ఫారములు ఆఫీసు పనిచేయు కాలములో 17-5-70 తేదీ తర్వాత ఆఫీసునందు దొరకవు. పోస్టుద్వారా పంపబడవు.

6. టెండరు ఫారము ఖరీదు ఏ పర్యాయము చెల్లించిన దీనిని ఎట్టి పరిస్థితులలోను వాపసు చేయబడదు.

7. లక్ష రూపాయలకు పైబడి విలువగల పనులకు సరిపడినట్లు టెండరు కాంట్రాక్టర్లు మాత్రమే రిజిస్ట్రేషన్ ఆర్డరు [illegible] కలిగి వుండవలెను.

షరా:— శ్రీశైలం ప్రాజెక్టు వద్ద ఇంజనీరు [illegible] రూ. 50,000/— [illegible] ధరావత్తు పరిగణించు పనులు [illegible] కాంట్రాక్టర్లు పై ధరావత్తు మొత్తములో 1/10 వంతు చెల్లించుటకు అనువుగా వుండవలెను.

జె రాజారావు
సూపరింటెండింగ్ ఇంజనీరు,
శ్రీశైలం ప్రాజెక్టు సర్కిలు (సివిల్)

శ్రీశైలం డాము ఊస్టు
తేది 21—4—70.

శ్రీదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయరుస్వామివారు మంగళాశాసన పూర్వకముగా వ్రాయునది— శ్రీమధుభయ వేదాన్తాచార్య పీఠ యాజమాన్యమున

"అతి శాంతి" అను శ్రీరామానుజ క్రతువు

తిరుమల కొండపై 1970 మే నెల 12, 13, 14 లో 108 శ్రీభాష్య పండితులతోను, శ్రీ తిరుకోవ్రతువు శ్రీరంగమున ఈ మే 18, 19, 20 తేదీలలో 108 భగవద్విషయ పండితులతోను, శ్రీభాష్యభగవద్విషయ పరీక్షలు జరుగును. భక్తులగు తాము తమ స్వరూపానుగుణముగ తను—మన—ధన కైంకర్యములలో పాల్గొనగోరెదము.

శ్రీ మధుభయ వేదాన్తాచార్య పీఠము
తిరుమల [చిత్తూరు జిల్లా], లేక, శ్రీరంగము [తిరుచ్చి జిల్లా]

దక్షిణ రైల్వే - గుంతకల్లు డివిజన్

టెండరు నోటీసు నెం: 36

ఈ క్రింద తెలిపిన పనులకు విడివిడిగా సీలువేయబడిన టెండర్లు 20—5—1970 తేది సా॥ 3 గంటలవరకు అందుకొనబడి అదేదినము సా॥ 3—30 గంటలకు తెరువబడును.

పనుల నెం.	పని వివరం	సుమారు విలువ
1.	రేగుంట—I వ క్వార్టరు నివాస గృహములు—2, యూనిట్లు, క్వార్టరు II నివాస గృహములు—2 యూనిట్లు, క్వార్టరు III నివాసగృహములు—2 యూనిట్లు నిర్మించుట.	రూ. 30,300/—
2.	వందలూరు—II క్వార్టరు నివాస గృహములు—4 యూనిట్లు, III క్వార్టరు నివాస గృహము—1— యూనిట్ కడవయందు I క్వార్టరు 4 యూనిట్లు నిర్మించుట.	37,600/—
3.	రాయమారు II క్వార్టరు నివాస గృహములు 2 యూనిట్లు నిర్మించుట.	12,000/—
4.	హాస్పిటల—II వ క్వార్టరు నివాస గృహములు 2 యూనిట్లు నిర్మించుట.	16,100/—
5.	రేగుంట పెక్టర్ — వూడి — రేగుంట స్టేషనుల మధ్య 128/0 నుండి 133/0 కిలోమీటర్ల మధ్య డౌన్ లైన్ పై స్క్రీనింగు చేయుటకై 40 మిల్లి మీటర్ల పరిమాణం గల గ్రావెట్ రాతి కంకర నమ్మలు చేయుట.	65,000/—

టెండరు ఫారం ఖరీదు (తిరుగు బడరాదు) క్రింద ఒక్కొక్కటికి రు. 10/— (పది రూపాయలు మాత్రం) అను డివిజనల్ పే మాస్టర్, దక్షిణ రైల్వే, గుంతకల్లు వారికి లేక దక్షిణ రైల్వేపరి యే స్టేషన్‌మాస్టర్‌కుగాని చెల్లించి పొందిన రశీదును టెండరు ఫారముల నమ్మయికై పంపబడు దరఖాస్తునకు జతపర్చి పంపవలెను.

టెండరుఫారములు 19—5—1970 తేదీన సా॥ 3 గంటలవరకే జారీచేయబడును

డివిజనల్ సూపరింటెండెంటు (వర్క్స్)
గుంతకల్లు.

నిరోధ్

కుటుంబ నియంత్రణకు సులభమైన, సురక్షితమైన సాధనం

ఈ నాడు పిల్లలు యాదృచ్ఛికంగా కాక కావలసినప్పుడే పుట్టేటట్లు చెయ్యవచ్చు. బిడ్డ పుట్టటాన్ని యిష్టం ప్రకారం వాయిదా వేసే శక్తిని మీకు నిరోధ్ యిస్తుంది. నిరోధ్ వంటి సంతాన నిరోధక రబ్బరు సాధనాలను ప్రపంచమంతటా వుపయోగిస్తున్నారు. ఎందుచేతనంటే, అవి సులభమైనవి, సురక్షితమైనవి, మీ ఆరోగ్యానికి భంగం కల్గించనవి. నిరోధ్‌ను అతి మేలురకం రబ్బరుతో తయారుచేశారు. దానికి ప్రభుత్వం పన్నిడీయిస్తోంది. అందుచేతనే 15 పైసలకూ 3 చొప్పున తక్కువ ధరకు దానిని అమ్ముతున్నారు. నిరోధ్‌ను కిరాణా దుకాణాల్లోనూ, మందుల షాపుల్లోనూ, జనరల్ స్టోర్సులోనూ, కిళ్లీ కొట్టుల్లోనూ, యితరచోట్లా కూడా అమ్ముతారు. కుటుంబం విషయంలో బాధ్యతా భావంగల పురుషులకోసం.—నిరోధ్.

davp 70/1

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు (ఆర్ & బి)

డిపార్టుమెంటు

నం 62/T.M2/70-71/202

చిట్ టెండరు నోటీసు నెం. 11

తే. 9—3—70 నకు రెండవసారి

[illegible]

టెండరు డాక్యుమెంటు పారము ధరావత్తు (తిరుగబడదగినది) [illegible] 30—4—70 నుండి 1—5—1970 వరకు పొందగలదు. టెండరు డాక్యుమెంట్లు మేనేజింగ్ ఇంజనీరు, పి డబ్ల్యు.డి. (రోడ్లు మరియు భవనములు) వారి కార్యాలయములో 16—5—1970 నుండి పొందవచ్చును.

మిగిలిన వివరములు చిట్ టెండరు నోటీసు నెం. 11 తే. 9—3—70 ప్రకారము వుండును.

(సం) డి. శ్రీరామమూర్తి, BE (AMIE)
మేనేజింగ్ ఇంజనీరు, పి.డబ్ల్యు.డి
(ఆర్ & బి) వారి కార్యాలయము, [illegible]

సైనికకార్యక్రమాలకు విపరీతపు ఖర్చు

చైనా నాయకులపై రష్యా నిశిత విమర్శ

మాస్కో, ఏప్రిల్ 28:

చైనా, ప్రజల ప్రాథమిక అవసరాలనుసైతం విస్మరించి దేశపు ఆర్థిక వ్యవస్థంతా సైనిక అవసరాలకే చైనా నాయకులు వినియోగిస్తున్నట్లు సోవియట్ ప్రభుత్వ వార్తా సంస్థ ఇజ్వెస్తియా విమర్శించింది.

మావో విధానాలు నిశితంగా విమర్శిస్తూ ఆర్థికవేత్త డా. స్టడికోవ్స్కీ వ్రాసిన సుదీర్ఘ వ్యాసాన్ని ఇజ్వెస్తియా నిన్న ప్రచురించింది. ఖండాంతర వేధులను ప్రయోగించే స్థితికి తాము చేరుకోబోతున్నామని ప్రపంచానికి తెలియజెప్పటానికా అన్నట్టు, ఉపగ్రహ ప్రయోగం గురించి చైనా ప్రకటించిన రెండు రోజుల తరువాత ఇజ్వెస్తియా యీ వ్యాసాన్ని ప్రచురించడం గమనార్హం.

అయితే తమ వ్యాసంలో డా. స్టడికోవ్స్కీ చైనా ప్రయోగించిన ఉపగ్రహం గూర్చి గాని, చైనా సైనిక కార్యక్రమం గూర్చి గాని ప్రస్తావించలేదు. అయితే పారిస్ పత్రికలు లతి క్లుప్తంగా ప్రచురించిన యీ ఉపగ్రహ ప్రయోగం దృష్టిలో పెట్టుకునే యీ వ్యాసం ప్రచురించబడినట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

ఆగ్రరాజ్యంగా రూపొందాలన్న కాంక్షతో మావోయిస్టులు తమ కాలాన్ని పూర్తిగా సైనిక కార్యకలాపాలకు, యుద్ధ సన్నాహాలకే వినియోగిస్తున్నారని కూడా ఆ వ్యాసంలో విమర్శించారు.

ఇటీవలి సంవత్సరాలలో చైనా లో సైనిక సన్నాహం ఉధృతంగా జరుగుతున్నది. దీని వలన ప్రభుత్వ బడ్జెట్టులో 40 శాతం ఖర్చు కావటమే కాకుండా యితర సామాజిక కార్యకలాపాలన్నీ సైనిక అభివృద్ధికే పరిమితం అయినవి. దేశ రక్షణకు అవసరమైన దాని కంటే ఎన్నో రెట్లు ఎక్కువగా యీ సైనిక సన్నాహం జరుగుతున్నది అని ఆ వ్యాసంలో విమర్శించారు.

—:o:—

9 మంది స్త్రీలకు శిక్షలు

విజయవాడ, ఏప్రిల్ 28: అశ్లీల చర్యలు జరిపిన 9 మంది స్త్రీలను రెండవ తరగతి గౌరవ మెజిస్ట్రేటు శ్రీ కోటేశ్వరరావు నిన్న విచారించి, వారందరికీ 100 రూపాయల జరిమానా నుంచి 4 వారాల జైలుశిక్ష వరకు విధించారు. పట్టణ డి. ఎస్. పి. శ్రీ డి. వి. నరసింహమూర్తి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ శ్రీ ఆర్. నాగయ్య, సబ్‌ఇన్‌స్పెక్టర్లు శ్రీ ఎ. ప్రతాపరావు, శ్రీ ఎస్. హెచ్. ఎస్. శాస్త్రి ప్రత్యేక దాడులు జరిపి పై 9 మంది స్త్రీలను పట్టుకున్నారు.

చైనాలో పలుచోట్ల అణు కేంద్రాలు

వియన్నా, ఏప్రిల్ 28: సోవియట్‌యూనియన్ దాడి జరుపుతుందేమోనన్న అనుమానంతో మొదట జాగ్రత్తకై చైనా తన ముఖ్యమైన అణుకేంద్రాలను వివిధ ప్రాంతాలలో నెలకొల్పినట్లు యిచ్చట దవుత్య నిపుణులు పేర్కొంటున్నారు. రాకెట్ అభివృద్ధి కార్యక్రమాన్ని కూడా చైనా కొనసాగిస్తున్నట్లు యీ వర్గాలవారు చెప్పారు.

ఇటీవలకు సింకియాంగ్ రాష్ట్రంలో అణు కేంద్రాలను అధిక సంఖ్యలో చైనా నిర్మించింది. అయితే చైనా రష్యా వివాదం ఫలితంగా యిది ప్రమాద భరితమని చైనా సమ్మతిస్తున్నట్లు కనబడుతున్నది.

అణు కేంద్రాలలో ముఖ్యమైనవి టిబెట్ పర్వతాల మరికొన్ని మారుమూల ప్రాంతాలలోనూ తరలించినట్లు తెలుస్తున్నది.

మరికొన్ని విజయాలు

తొలి చైనా ఉపగ్రహం అంతరిక్షంలో భూప్రదక్షిణ జరుపుతున్న యీ సమయంలో న్యూ చైనా వార్తా సంస్థ ఒక ప్రకటనచేస్తూ శాస్త్రీయ సాంకేతిక రంగాలలో యింకా అనేక విజయాలు సాధించటానికి చైనా శాస్త్రజ్ఞులు కంకణం కట్టుకున్నట్లు పేర్కొన్నారు.

ఈ సంవత్సరం ఖండాంతరవేధి రాకెట్‌ను చైనా ప్రయోగించి పరీక్షించ గలదని అమెరికా భావిస్తున్నది.

బంజరు పంపిణీకి ఉద్యమం

చండ్ర రాజేశ్వరరావు వివరణ

హైదరాబాద్, ఏప్రిల్ 28: బంజరు భూముల పంపిణీ భూతిపిసోయి లక్ష్యం [illegible] ఆంధ్రప్రదేశ్‌లో కలసి [illegible] ఆందోళన చేస్తుందని ఆంధ్ర పార్టీ [illegible] పార్టీ కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు పేర్కొన్నారు.

రాష్ట్ర వ్యవసాయ కూలీ సంఘం ఆధ్వర్యంలో యిచ్చిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో లక్ష ఎకరాలు పైగా ప్రభుత్వ బంజరు భూములు లేని పేదలు ఆక్రమించుకున్నారన్నారు. [illegible] రణలు అమలు పరచడానికి ప్రభుత్వం పన్నాగం పన్నుతోందన్నారు. పేదలకు పంచడానికి మిగులు భూమి లేదన్న వాదాన్ని ఆయన ఖండించారు. అడవులు, బంజరుల రూపంలో సాగుకు లాయక్కు అయిన భూమి చాలా 21 కోట్ల ఎకరాలు ఉందన్నారు. ఇది గాక కొన్ని రాష్ట్రాలలో గరిష్ఠ పరిమితికి మించిన మిగులు భూమి ఉందన్నారు.

రాష్ట్ర వ్యవసాయ కూలీ సంఘం అధ్యక్షుడు శ్రీ స్వర్గం వేమయ్య అధ్యక్షత వహించారు. సాంఘిక, ఆర్థిక అసమానతల తొలగించడానికి రాజ్యాంగంలోని వివిధ మలుపులను నిబంధనలను ఎగిరా అమలుపరచలేదన్నారు.

వ్యవసాయ కూలీల, రైతుల స్థితిగతులను మెరుగుపరచనిదే దేశం అభివృద్ధి సాధించలేదని ఆహ్వానసంఘం అధ్యక్షుడు శాసన సభ్యులు శ్రీ పూలసుబ్బయ్య అన్నారు.

శ్రీ శ్రీనివాస్, నాగార్జునసాగర్ పోరాడు వంశధార ప్రాజెక్టులు రాష్ట్రంలోని వెనుకబడిన మెట్ట ప్రాంతాలకు ప్రయోజనకరం కాగలదన్నారు.

ఈ ప్రాజెక్టుల కింద రైతులకు భూములు లేని పేదలకు పట్టాలు యివ్వాలని ఆయన అన్నారు. వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమలు ప్రారంభించడానికి కృషి జరుగాలన్నారు.

శ్రమజీవుల కోసం జరిగిన ఉద్యమాలలో అసువులు బాసిన వారికి జోహార్లర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు.

నక్సలైటు దాడులు అణచడానికి చర్యలు

ప్రభుత్వం యోచన: ప్రొద్దువాక సంఘటనపై అధికార ప్రతినిధి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 28:

కృష్ణాజిల్లాలో ప్రొద్దువాక గ్రామంలో మొన్న రాత్రి నక్సలైటులు చేసిన దాడిపై ఈ ఉద్రవాన్ని ఎదుర్కొనడంలో యింకా ఏమి గట్టి చర్యలు తీసుకోవాలి అనే ఆలోచన ప్రభుత్వానికి కలిగింది.

అరాజకాన్ని సృష్టించి శాంతిభద్రతలు చెదరగొట్టి చట్టబద్ధులయిన ప్రజలలో భీతావహాన్ని రేకెత్తించడానికి యింతవరకు శ్రీకాకుళం జిల్లాలోనే తమ దృష్టిని లగ్నం చేసివున్న నక్సలైటులు ప్రభుత్వం తీసుకున్న గట్టి చర్యలు, ప్రదర్శించిన పట్టుదల వల్ల ప్రభుత్వ దృష్టిని వేరు చోట్లకు మరల్చడానికి రాష్ట్ర మంతటికూడా శ్రీకాకుళం జిల్లా మాదిరిగానే చెదురు మదురు సంఘటనలు తేవడియాలని వ్యూహాన్ని మార్చిన పరిస్థితిని ప్రభుత్వం గమనించింది.

కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాలకు చెందిన విద్యావంతులయిన యువకులు యితరులు శ్రీకాకుళం జిల్లా వదిలి రాష్ట్రంలో అన్ని జిల్లాలకు వెళ్లగా నక్సలుకుంటూ అక్కడక్కడ కొనసాగిస్తున్న దురంతాలను ప్రభుత్వం కనిపెడ్తూనే ఉన్నదని, ప్రజల సహకారంతో యిట్టి అరాజక చర్యలను ఎదుర్కొనగలమని ప్రభుత్వం భావిస్తోందని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు అన్నారు.

డెల్టా జిల్లాలకు పాకిన యీ ఉద్యమం ప్రజల దృష్టిని చెడగొట్టి ఇనిక చర్యలను జరగకుండానికే అని అధికార వర్గాలవారు భావిస్తున్నారు. ప్రొద్దువాక సంఘటనను గూర్చి ప్రభుత్వానికి నివేదిక యివ్వడానికి డిప్యూటీ యిన్‌స్పెక్టరు జనరల్ ఆఫ్ పోలీసు శ్రీ నారాయణరావును రాష్ట్ర ప్రభుత్వం కృష్ణా జిల్లాకు పంపుతున్నది. మే మూడవ తేదీన రాష్ట్ర వ్యవహారాల మంత్రి శ్రీ జంగం వెంగళరావు ప్రజలలో ధైర్యాన్ని ప్రబోధించడానికి ప్రొద్దువాక వెడుతున్నారు.

హోమియోపతి

తెలుగు, ఇంగ్లీషు, అరబ్బు, కన్నడములలో హోమియోపతి యందు సమగ్ర కంటెన్టెడ్ పోస్టల్ ట్యూషన్ చక్కగా నిరవధికముగా యివ్వబడును. ఇండియాలో ఉత్తమమైనది. ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి.

ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీస్,
6, స్ట్రింగర్స్ వీధి, మద్రాసు—1.

కృష్ణాజిల్లాపరిషత్ - చిలకలపూడి

ఎగ్జిక్యూటివు ఇంజనీరు వారి కార్యాలయము

చిట్ టెండరు నోటీసు నెం. 2/70-71 తేదీ 24-4-70

సీలువేయబడిన టెండర్లు నిర్ణయించబడిన ఫారములో ఈ క్రింద పేర్కొనబడిన పనులకు కృష్ణాజిల్లా పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి తేదీ 5-5-70 సాయంత్రము 4-00 గంటల వరకు తీసుకొనబడి, అదేరోజు సాయంత్రము 4-15 గంటలకు తెరువబడును.

టెండరు ఫారముల పైన తేదీ ఆఫీసు నుండి తేదీ 2-5-70 నుండి 4-5-70 వరకు ఆఫీసు పనులకు పనిదినాలుగా చూపబడిన పైకము చెల్లించి చలాను పుస్తకంలో దరఖాస్తులో నింపవలసి వుంటుంది. టెండరు ఫారములు ఖరీదు కృష్ణాజిల్లా పరిషత్ జనరల్ ఫండ్సు [illegible] పుస్తకాలు టెండరు జతపర్చి పంపరాదు. టెండరు జతపర్చవలసిన చలానాను యివ్వవలయును.

ఏ ఒక్క టెండరును లేక అన్ని టెండర్లను నిరాకరించు అధికారము పై వారు కలిగియున్నారు.

ఇన్‌కమ్‌టాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టు తప్పనిసరిగా టెండరుకు జతపరచవలెను.

ప్రతి ఒక టెండరు ఆ పనికి నిర్ణయించిన ధరావత్తు కృష్ణాజిల్లా పరిషత్ జనరల్ ఫండ్సు [illegible] చలానాను టెండరుకు జతపర్చవలెను. సదరు చలానాను జతపరచని టెండర్లు అంగీకరించబడవు.

మిగిలిన వివరములన్నియు ఆఫీసు నోటీసు బోర్డులందు వ్రేలాడదీసి తెలుపబడును.

క్రమ నెం.	పనుల పేరు	టెండరు ఫారం ఖరీదు	సెక్యూరిటీ డిపాజిట్	ధరావత్తు	టెండర్లు స్వీకరించు తేదీ	కాంట్రాక్టు కాల పరిమితి
1.	రాజాపేటస్టేషన్ దగ్గర కాలువపై 4/4-160 వద్ద వంతెన కట్టుట. (తెరువని పిల్లర్) పిల్లర్ — డిపెడ్ లు పనిపై 1/0 నుండి పనికొరకు పాలిమేలో తయారు రోడ్డుకు.	రు. 10-00	రు. 0-30	రు. 1500	6 నెలలు	ఎల్.ఎస్

(సం.) ఎస్. రామమూర్తి నాయుడు,
ఎగ్జిక్యూటివు ఇంజనీరు,
కృష్ణాజిల్లా పరిషత్.

కమ్యూనిస్టుల దౌర్జన్యాలను ప్రతిఘటించేందుకు చర్యలు

కొత్త కాంగ్రెసు, తదితర ప్రజాస్వామ్య పార్టీలతో ఫ్రంటు ఏర్పాటు: రాజాజీ సూచన

[illegible] ఏప్రిల్ [illegible] రాజాజీ [illegible] ప్రజాస్వామ్య పక్షాలు కలిసి కమ్యూనిస్టుల విధ్వంసకాండకు ప్రతిగా ఒక యునైటెడ్ ఫ్రంటును ఏర్పాటు చేయకపోతే దేశం [illegible] ప్రమాదంలో చిక్కుకు పోతుందని ఆయన హెచ్చరించారు.

ఇటీవల [illegible] పరిపాలయంలో [illegible] కమ్యూనిస్టులు [illegible] తీసుకొనడానికి [illegible] తదితర [illegible]

గిరి ఎన్నిక రేపు:

దరఖాస్తు వివరాలకు సాక్ష్యాలకు వైరుధ్యం

సుప్రీంకోర్టులో దస్తగిరి వాదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:

రాష్ట్రపతిగా శ్రీ వి. వి. గిరి ఎన్నికను సవాలు చేస్తూ దరఖాస్తులు దాఖలు చేసినవారు దాఖలుచేసిన సాక్ష్యం, ప్రమాణంలోని వివరాలకు, దరఖాస్తులోని విషయాలకు "విరుద్ధంగా" వున్నదని, శ్రీ గిరి న్యాయవాది శ్రీ దస్తగిరి నేడు ఆ దరఖాస్తును విచారిస్తున్న సుప్రీంకోర్టు అయిదుగురు న్యాయమూర్తుల బెంచిముందు తమవాదం కొనసాగిస్తూ చెప్పారు.

దరఖాస్తులో వివరాలుగా పేర్కొనబడినవి, సాక్ష్యాలు చెప్పిన సాక్ష్యాలలో ప్రస్తావితం కాలేదని శ్రీ దస్తగిరి అన్నారు. శ్రీ దస్తగిరి తమ వాదన ప్రారంభించి నేటికి రెండవరోజు.

శ్రీ సంజీవరెడ్డి కీలాన్ని విమర్శిస్తూ ప్రచురించబడిన కరపత్రాన్ని పార్లమెంట్ కేంద్ర హాలులో స్వీకరించిన వారున ఎలా పురుషాక్షులను సేకరించడం జరిగిందని, కాని ఆ సాక్ష్యాలు టిప్ ఎన్నికపిటిషన్‌లో ఆ విషయం గురించి చెప్పలేదని, శ్రీ దస్తగిరి ఆరోపించారు.

రాష్ట్ర వ్యవహారాలు కూలిన సంఘటనలు అయిన యిప్పుడు ప్రారంభోత్సవం గావించారు ఆంధ్రప్రదేశ్‌లో లక్ష ఎకరాలు పైగా ప్రభుత్వ బంజరు భూములు లేని పేదలు ఆక్రమించుకున్నారన్నారు. [illegible] రణలు అమలు పరచడానికి ప్రభుత్వం పన్నాగం పన్నుతోందని ఆయన ఆరోపించారు. పేదలకు పంచడానికి మిగులు భూమి లేదన్న వాదాన్ని ఆయన ఖండించారు. అడవులు, బంజరుల రూపంలో సాగుకు లాయక్కు అయిన భూమి చాలా 21 కోట్ల ఎకరాలు ఉందన్నారు. ఇది గాక కొన్ని రాష్ట్రాలలో గరిష్ఠ పరిమితికి మించిన మిగులు భూమి ఉందన్నారు.

రాష్ట్ర వ్యవసాయ కూలీ సంఘం అధ్యక్షుడు శ్రీ స్వర్గం వేమయ్య అధ్యక్షత వహించారు. సాంఘిక, ఆర్థిక అసమానతల తొలగించడానికి రాజ్యాంగంలోని వివిధ మలుపులను నిబంధనలను ఎగిరా అమలుపరచలేదన్నారు.

వ్యవసాయ కూలీల, రైతుల స్థితిగతులను మెరుగుపరచనిదే దేశం అభివృద్ధి సాధించలేదని ఆహ్వానసంఘం అధ్యక్షుడు శాసన సభ్యులు శ్రీ పూలసుబ్బయ్య అన్నారు.

శ్రీ శ్రీనివాస్, నాగార్జునసాగర్ పోరాడు వంశధార ప్రాజెక్టులు రాష్ట్రంలోని వెనుకబడిన మెట్ట ప్రాంతాలకు ప్రయోజనకరం కాగలదన్నారు.

ఈ ప్రాజెక్టుల కింద రైతులకు భూములు లేని పేదలకు పట్టాలు యివ్వాలని ఆయన అన్నారు. వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమలు ప్రారంభించడానికి కృషి జరుగాలన్నారు

శ్రమజీవుల కోసం జరిగిన ఉద్యమాలలో అసువులు బాసిన వారికి జోహార్లర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు.

మర్రిపాడు అడవులలో పోలీసుల గాలింపు

ఎనిమిదిమంది అరెస్టు

నెల్లూరు, ఏప్రిల్ 28: కొంతమంది నక్సలైటులు దాగుకున్నారని తెలిసి కోవూరు పోలీసులు నెల్లూరు జిల్లాలోని మర్రిపాడు, రిజర్వు ఫారెస్టుపై దాడి చేశారు. ఎనిమిదిమందిని అరెస్టు చేశారు. వారినుంచి కొంత నక్సలైటు సాహిత్యం స్వాధీనపరచుకున్నారు. వారిని జ్యుడిషియల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేట్ రిమాండులో ఉంచారు.

పర్వతపల్లి బాంబు పేలుడు కేసు దర్యాప్తు జరుగుతున్నది.

నెల్లూరు జిల్లా కోవూరు తాలూకాలో కొన్ని హత్యలు, దోపిడులు జరుపాలని నక్సలైటులు చేసిన కుట్ర బయటపడింది. కోవూరు తాలూకాలో ప్రముఖ భూస్వాముల యిండ్లలో దోపిడి చేయడానికి ఈహత్యాలు కావించడానికి నక్సలైటులు పన్నాలు కావించారు కూడా. నిందితులను అరెస్టు చేయడానికి పోలీసులు గట్టి యత్నం చేస్తున్నారు. (స. వి.)

రు 1 లక్షల బంగారం పట్టివేత

కోజికోడ్, ఏప్రిల్ 28: కన్నూర్ జిల్లాలోని కాసర్‌గోడ్ సమీపంలో నిన్న తెల్లవారుజామున ఒక కారులో షుమారు నాలుగున్నర లక్షల రూపాయల విలువగల బంగారు బిస్కెట్లను కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు.

కారు డ్రైవర్ యింటిని పోలీసుల సహాయంతో కస్టమ్స్ అధికారులు సోదా చేయగా లక్షన్నర రూపాయల నోట్లు దొరికాయి.

తింపు, ఏప్

ప్రమాదస్థితినుంచి దేశాన్ని కాపాడగలవారు యువకులే

కర్తవ్య నిర్వహణకు సంసిద్ధులు కావాలని ఒంగోలు జిల్లా యువజన కాంగ్రెస్ మహాసభలో పంజీవరెడ్డి ఉద్బోధ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

మార్కాపురం, ఏప్రిల్ 28 : దేశస్వాతంత్ర్యం తప్ప మరేమీ కన్పించకుండా, 1942 సంవత్సరంలో యువకులు ఉత్సాహంతో ఆత్మార్పణ చేసుకోడానికి సిద్ధమై ముందుకు దూకినట్లుగా ఈరోజు మరల దేశ భవిష్యత్తు ఉజ్వలంగా రూపొందించడానికి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి దేశ సమైక్యతను కాపాడడానికి యువకులు ముందుకు రావలని సంస్థా కాంగ్రెస్ నాయకులు శ్రీ నీలం సంజీవరెడ్డి ఈ రోజు ఇక్కడ యువజనానికి ఉద్బోధించారు.

యువజనుల హృదయం మనస్సు నిర్మలంగా ఉంటుందని వారిలో విద్యా, విజ్ఞానం, ఉత్సాహం ఎక్కువని, స్వార్థం ఇంకా వారి హృదయంలో గూడు కట్టుకోలేదని అందువల్ల వారు దేశ భవిష్యత్తును తీర్చి దిద్ద గలవనిపరుస్తులని ఆయన ప్రకటించారు.

ఈ రోజు యువకులు నిర్భయంగా, నిష్కర్షగా అన్యాయాన్ని బహిరంగపరచి దాన్ని చక్కదిద్దడానికి పూనిక వహించాలని ఆయన అన్నారు.

ఒంగోలు జిల్లా ప్రప్రథమ యువజన కాంగ్రెస్ మహాసభ, ఈ ఉదయం ఇక్కడ రెడ్‌హిల్ సహకార సినిమాలో జరిగింది. ఈ జిల్లా ఘనుడేగాక ఇతర జిల్లాల నుండి కూడా 1000 మందికి పైగా యువకులు హాజరైనారు. ఈ మహాసభకు హాజరు కావలసిన సంస్థా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప నివాసం అలస్యం అయిన కారణంగా హాజరు కాలేక పోయారు.

మధ్యాహ్నం జరిగే రాజకీయ మహాసభకు హాజరు అవుతారు. ఇంత దరకు వస్తారని ఆశించిన ఉత్తరప్రదేశ్, మాజీ ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తా, యువజన కాంగ్రెస్ వాయిదాలకు శ్రీమతి తారకేశ్వరిసిన్హా అని ఎర్పాటైన పరిణామాలవల్ల హాజరు కాలేకపోయారు. అఖిలభారత సంస్థా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ పెండేకంటి వెంకట సుబ్బయ్య జాతీయ జెండాను ప్రతిష్ఠించారు.

దేశ భవిష్యత్తు ముందుతరం వారి చేతుల్లో ఉన్నదనే ఆధారపడి ఉంటుంది దేశ సమస్యలను అవగాహన చేసుకుని పరిష్కరించడానికి యువకులు సదా సిద్ధంగా వలని యువకులు సదా సిద్ధంగా వలని ఆయన ఉద్బోధించారు.

ఈ మహాసభకు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వాడేల్ల బాస్కరరావు

మిగతా 4 వ పేజీలో

ప్రజాస్వామ్యం : విజలింగప్ప విజ్ఞప్తి

1 వ పేజి తరువాయి

కాని అది ఆలా ఎందుకు జరుగలేదో అర్థంకాక కలిగిస్తోందన్నారు. ఒకమాట అనుకొన్నప్పుడు ఏవైనప్పటికీ దానికి కట్టుబడి ఉండాల్సిందే వన్నారు.

ప్రజాతంత్ర వర పత్రిక ప్రయోజనాన్ని ప్రస్తావిస్తూ, రెపుటోర్పి, శ్రమపెడి, దేశ సంపదను తృప్తి చెపించేవారు దేశానికి అమూల్యమైన సేవచేసేవారని, అటువంటి వారికి రాజకీయ చైతన్యాన్ని ఈ పత్రిక అందచేయగలదని ఆశించారు.

చైనా ఒక ఉగ్రరూపం అంతరిక్షంలో ప్రయోగించిన విషయం వివరించి, దాని అంతరార్థం ఏమిటో తెలుసుకోవలన్నారు. మారణాయుధాలను అనంతంగా తృప్తి చేయుడమే చైనా లక్ష్యమన్నారు. శాంతి కార్య, బుద్ధభగవన్, మహాత్మాగాంధి పుట్టిన ఈ దేశంలో అంతర్జాతీయంలో లబ్ధాలను ప్రచార చేయుటాన్ని శ్రీ నిజలింగప్ప గర్హించారు.

శ్రీ జి. సి. కొండయ్య స్వాగతం చెప్పారు. శ్రీయుతులు ఎస్. లక్ష్మీనారాయణ, వి. బంగారయ్య, (సిద్ధలూరు మాజీ ఎం.ఎల్.ఏ.) వై. వి. రావు ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ పి. నారాయణరావు వందన సమర్పణ చేశారు.

సమిష్టిగా పేరుసూచి సేవేతన సంఘంలో ఉద్యోగులకుస్థానం

ప్రధాని ప్రకటన: తాత్కాలిక నివేదికపై త్వరలో సిఫార్సులు అందిగలవని ఆశాభావం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మూడవ వేతనసంఘం వీలైనంతత్వరలో తాత్కాలిక నివేదికపై సిఫార్సులు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నదనీ, యీ విషయంలో ప్రభుత్వం ఎంతో ఆతృతతో ఉన్నదని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడు రాజ్యసభలో ప్రకటించారు.

అయితే, యీ విషయంపై వేతన సంఘానికి ఆదేశం ఇవ్వడం గాని, వ్యవధిని నిర్ణయించడం గాని సమంజసమని ప్రభుత్వం భావించడం లేదని ఆమె చెప్పారు.

శ్రీ వి. కె. అద్వాని ప్రశ్నకు శ్రీమతి గాంధి జవాబిస్తూ, ఉద్యోగుల సంఘాల వారు తమకు(సంఘాలకు) అంగీకారయోగ్యమైన ఒక ప్రతినిధిని పంపిస్తే, ఆయనను వేతన సంఘంలో కార్మిక ప్రతినిధిగా నియమించగలమనీ, యీ విషయాన్ని కార్మిక శాఖ పరిశీలిస్తున్నదనీ తెలిపారు.

వేతన సంఘానికి సమర్పించిన అంశాలను గురించి ముఖ్యంగా ఆ సంఘ తాత్కాలిక, ఖరారు నివేదికలకు వ్యవధిని నిర్ణయించవలసి నదాన్ని గురించి అన్నపార్టీల సభ్యులు అసంతృప్తిని వ్యక్తం చేశారు.

వేతన సంఘాన్ని కూర్చిన తరువాత మాత్రమే సభ్యులు సమర్పిస్తూ, కార్మిక ప్రతినిధి కాని, సంఘం ఉద్యోగులకు విజ్ఞాపనలు ఎలా ఉంటుందని ప్రశ్నించారు.

గందరగోళం

అనుబంధ ప్రశ్న వేయడానికి తమలో ఒకరికి శ్రీ టి. వి. ఆనందరావుకు అవకాశం ఇవ్వనందుకు ప్రతిపక్షాలవారు శ్రీ వి. వి. మిశ్రా, ప్రతిపక్ష కాంగ్రెసు సభ్యులపై అధ్యక్షునిపై ఖరీదు నిరసన తెలియజేయడంతో సభలో కొంతసేపు గందరగోళం జరిగింది.

అధ్యక్షులు ఎన్డ్ పరిస్థితిని సమీక్షించి రని శ్రీ సి. డి. పాండే ఆరోపించగా, అధ్యక్షులను, సభలలో లభ్యమైనట్లు సభ్యులు సరిగ్గా వాళ్ళ ఆవేదనను వ్యక్తపరుస్తున్నారని మీరు వినవలసిన్నదని అధ్యక్షుడు శ్రీ భూపేష్ గుప్తా చెప్పారు. కేంద్ర కాంగ్రెసు సభ్యులు పార్టీ ప్రాతిపదికపై సభలో కొంతసేపు గందరగోళం జరిగింది.

అధ్యక్షులు శ్రీ పి. వి. నరసింహారావు సభ్యులు రని శ్రీ సి. డి. పాండే ఆరోపించగా, అధ్యక్షులను, సభలలో లభ్యమైనట్లు సభ్యులు సరిగ్గా వాళ్ళ ఆవేదనను వ్యక్తపరుస్తున్నారని మీరు వినవలసిన్నదని అధ్యక్షుడు శ్రీ భూపేష్ గుప్తా చెప్పారు. కేంద్ర కాంగ్రెసు సభ్యులు పార్టీ ప్రాతిపదికపై సభలో కొంతసేపు గందరగోళం జరిగింది.

అధ్యక్షులు శ్రీ పి. వి. నరసింహారావు సభ్యులు రని శ్రీ సి. డి. పాండే ఆరోపించగా, అధ్యక్షులను, సభలలో లభ్యమైనట్లు సభ్యులు సరిగ్గా వాళ్ళ ఆవేదనను వ్యక్తపరుస్తున్నారని మీరు వినవలసిన్నదని అధ్యక్షుడు శ్రీ భూపేష్ గుప్తా చెప్పారు. కేంద్ర కాంగ్రెసు సభ్యులు పార్టీ ప్రాతిపదికపై సభలో కొంతసేపు గందరగోళం జరిగింది.

ప్రధానమంత్రి ఇంకా ఇలా చెప్పారు : — కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల విషయంలో నాకు ఎంతో సానుభూతి ఉంది. కాని భూములు లేని కార్మికులు, హరిజనులు, గిరిజనులతో పోలిస్తే కేంద్ర ఉద్యోగులను లేనివారిగా పేర్కొనడం సమంజసం కాదు.

సభలో జరిగిన గందరగోళాన్ని బహుశ దృష్టిలో పెట్టుకొని, ఆమె ఇలా అన్నారు. "ఈ విషయంలో తమకు ఎంతటి శక్తి ఉన్నదో చూపడానికి ప్రతిపక్ష సభ్యులు ప్రయత్నిస్తున్నారు. విషయంపై మాట్లాడడానికి బదులు వారు ఎప్పుడు నా తప్పులపైన, సోషలిజం అంటేఏమిటఅనేదానిపైన మాట్లాడతారు.;;

కాంగ్రెసు విధానాలను తాము అమలు చేస్తున్నామని శ్రీమతి గాంధి చెప్పగానే మధ్యలో నినాదం విషయం ఏమిటని ప్రతిపక్ష కాంగ్రెసు సభ్యుడు శ్రీ కె.ఎన్. బాబా అడిగారు.

ఆ ప్రశ్నకు ప్రధాని జవాబు చెబుతూ, "మధ్యలో నినాదం ముఖ్యమైనదేమీ కాదు. నేను అనుమానంలేదు. కాని ప్రజలకు ఆలోచనం, నీరు, లేదా ఇతర ముఖ్య వస్తువులు అందడం కన్నా ప్రాముఖ్యతను సమస్యనేదానికి నేను ఇస్తాను. ప్రతి విషయాన్ని సమగ్ర దృష్టిలో పరిశీలించాలి అన్నారు.

అంతకు ముందు డాక్టర్ బాబు మహావీర్ (ఆంధ్రులు ఆహారశాఖ సహాయ మంత్రి శ్రీ పి. నేడు జవాబిస్తూ, తాత్కాలిక నివేదికను పంపడానికి వేతన సంఘం అత్యంత ప్రయత్నిస్తుందని, సాధ్యమైనంత త్వరలో దీనిని సిఫార్సులు చేయగలదనే ప్రభుత్వం భావిస్తున్నదని చెప్పారు.

తేరళ ప్రభుత్వానికి ఇప్పట్లో ముప్పులేదు

తేరళ కాంగ్రెస్ నిర్ణయం ఫలితం

పట్నాయం, ఏప్రిల్ 28 : కేరళలో లతీపారంలో ఉన్నపుడు ఫ్రంట్ ప్రభుత్వంలో పనిచేస్తున్న కేరళ కాంగ్రెస్ పార్టి అధ్యక్షుడు సహకార మంత్రి రాజు ఇప్పట్లో ఎలాంటి ముప్పు లేదు.

ఆ పార్టి కార్యవర్గం మొన్న రాత్రి ఇక్కడ సమావేశమై, కొట్టారక్కర, నీలంబూర్ అసెంబ్లీ స్థానాలలో ప్రజలు ఇచ్చిన తీర్పుదృష్ట్యా ప్రభుత్వానికి మంత్రివర్గంలో కొనసాగాలని నిర్ణయించింది.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు: ఉ 7.00 మ. 1.50, సా. 7.00 ఆంగ్లంలో వార్తలు ఉ. 6.40, 8.15 మ. 1 30, సా. 6.00 రా. 9.00 10.30

గురువారం, ఏప్రిల్ 30

హైదరాబాదు

(40.4 మీ)

ఉ. 6.20 వందేమాతరం 6.30 భక్తి రంజని 7.15 సంగీతకృతి 7.30 సంస్కృత పాటలు 7.45 గానమృత 8.30 విజయవీచి 8.50.

మ. 12.30 హిందీ పాటలు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 న్యూస్‌రీల్ 1.40 చిత్రసీమ.

సా. 5.55 ప్రసార విశేషాలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 బాలమిత్ర 7.15 ఫరాన కాలక్షేపం 7.30 లలితసంగీతం 8.00 మీరు కోరిన పాటలు 8.30 వరి యు వ్రతం 8.45 జానపద గేయాలు 9.15 సుబద్ధ సంగీతం 9.30 సంస్కృత నాటిక 10.00 న్యూస్‌రీల్ 10.35 జనగణమన.

హైదరాబాద్-బి

కడప (333.3 మీ)

విశాఖపట్నం (322.6 మీ)

సా. 5.55 నుండి రా. 10.35 వరకు

(217.4 మీ)

ఉ. 6.30 వందేమాతరం 6.45 సుగం సంగీత్ 7.00 కె. ఎస్. బేగ్

మ. 2.00 శాస్త్రీయ సంగీత్ 2.20 వేణువు 2.50 సుగమసంగీత్

రా. 8.00 కె. ఎస్. బేగ్ 8.25 వేణువు 9.00 చిత్రపటాలు 10.00 పాశ్చాత్య సంగీతం 10.30 జనగణమన.

విజయవాడ

(357.1 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిసుధాస్రవంతి 7.15 సంగీతకృతి 7.30 సంస్కృత పాటలు 7.45 సుబద్ధసంగీత్ 8.30 కొరుమిల్లి రామదాస్: నాదస్వరం.

మ. 11.45 చిత్రతరంగిణి 12.00 కర్ర ఉమామహేశ్వరరావు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 కొరుమిల్లి రామదాస్: నాదస్వరం 1.40 పసిడి పంటలు 2.01 వి. సుబ్బలక్ష్మి

సా. 5.30 కర్ర ఉమామహేశ్వరరావు 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 గ్రామజగత్తు 6.30 చిత్రతరంగిణి 7.15 వంటగీతాలు 7.45 లలిత సంగీతం 8.25 జానపద 9.15 లలిత సంగీతం 9.30 సంస్కృత నాటిక 10.00 వి. సుబ్బలక్ష్మి 10.35 జనగణమన.

మద్రాసు

(416.7 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.30 నేటి కార్యక్రమ వివరణ 6.40 సంగీతస్వరాలు 7.30 వీణ 8.45 చిత్రగానం 9.30 సౌందరం కృష్ణన్ 10.30 గీతాంజలి

మ. 11.55 హిందీ సెలెక్షన్ 12.15 వాద్యసంగీత 12.30 గాత్రం 1 00 రాధా వరియార్: గాత్రం 1.30 చిత్రగానం 1.40 వాద్యగోష్ఠి.

సా. 5.30 సంగీత పాటలు 5.45 సెల్లిస్టు 6.00 కార్యక్రమ వివరణ 9.15 వాద్యసంగీతం 9 25 ఈ మహిషపాట 9.30 వేణువు 10.00 గాత్రం 11.00 జనగణమన.

పారిశ్రామిక సంస్థలలో కార్మికులకు వాటాపద్ధతి

ప్రోత్సహించడానికి కేంద్రం కృషి: లోక్‌సభలో శ్రీ సంజీవయ్య ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28 :

ఫ్యాక్టరీలలో మేనేజ్‌మెంట్లకు, కార్మికులకు మధ్య సహకార పద్ధతిని ప్రోత్సహించే ప్రతిపాదనను భారత కార్మిక మహాసభ ముందు, కార్మిక సంఘం ముందు పెట్టగలమని కేంద్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ డి సంజీవయ్య నిన్న లోక్‌సభలో చెప్పారు.

కార్మిక మంత్రిత్వశాఖ పద్దులపై రెండు రోజులపాటు జరిగిన చర్చకు ఆయన సమాధానమిస్తూ పై విషయాన్ని తెలియజేశారు.

కార్మికులకు ఏలా పైడే పథకం జలం ఫర్ సమ్‌థింగ్ ని ఒక ఎస్టేట్ లో మేనేజ్‌మెంట్ కార్మికులు 50 శాతం వాటాలు తీసుకున్నారని సిలాసిక్, ఆ సంస్థ మేనేజ్‌మెంటు కార్మికులు ఎలా పాలుపంచుకోవడానికి బుణాలను ఏర్పరచడానికి సంస్థను చెందిన డైరెక్టర్లు బోర్డులోని మొత్తం తొమ్మిదిమంది సభ్యులలోపు ఆరుగురు కార్మికుల ప్రతినిధులేనని, ఆ సంస్థ జయప్రదంగా పనిచేస్తూ పెద్ద మొత్తాలలో లాభాలు సంపాదిస్తున్నదని మంత్రి వివరించారు.

ఈ పద్ధతిని ప్రభుత్వ రంగం సంస్థలలో అమలు జరుపుతారా అని ఒక సభ్యుడు ప్రశ్నించగా శ్రీ సంజీవయ్య సమాధానమిస్తూ, అలాగే చేయాలని అన్నారు. ఈ పద్ధతిని ప్రభుత్వ రంగం సంస్థలలో కూడా ప్రవేశపెట్టడానికి ప్రయత్నించకపోతే ప్రైవేట్ రంగంలోని సంస్థలు దీన్ని అమలుపరచాలని ఏ అధికారంతో ఎలా చెప్పగలం అని మంత్రి ప్రశ్నించారు.

టెల్‌అవీవ్, ఏప్రిల్ 28 : సూయజ్ కాల్వపైబడి ఇజ్రేల్ సైన్యాలమీద నిన్నరాత్రి కాల్పులు జరిపిన సంయుక్త అరబ్ రిపబ్లిక్ తమ్ము స్థావరాలపై ఇజ్రేల్ విమానాలు దాడి చేసి వాటిని ధ్వంసం చేశాయని ఇజ్రేల్ సైనిక ప్రతినిధి ఒకరు చెప్పారు. ఇజ్రేల్ విమానాలన్నీ క్షేమంగా తిరిగి వచ్చాయి.

సైన్యానికి ఆధునిక ఆయుధాలసప్లయి

లోక్‌సభలో రక్షణమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28 :

చైనా, పాకిస్తానిల నుంచి భారత్‌కు ప్రమాదం పొంచియుండి, రెండు సైన్యాలను బలిపరుచుకోవడం భారత్‌కు అవసరమైనదని రక్షణమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు లోక్‌సభలో చెప్పారు.

ఇనిగా బలమైన సైన్యాలు కూడా అందుబాటులో ఉన్నాయి. దేశం ఎదుర్కొంటున్న రక్షణ సమస్యలలో ఇది ప్రధానమైనదని రక్షణమంత్రిత్వశాఖ పద్దులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ రక్షణ మంత్రి చెప్పారు.

లద్దాఖ్ పరిసరాల కొరత గురించి ఉదహరించి, మన సైనికదళాల సంఖ్యను లగ్గించడంవలనట్టి, ఆయుధశక్తిని ఇతోధికం చేయాలని నిర్ణయించడమైందని, మన సైనికదళాలను ఉత్తమ తరగతికి చేయడం ఆయుధ సామగ్రిని అందజేసినట్లు సభవారికి తెలియజేయడానికి తాను ఎంతో సంతోషిస్తున్నానని శ్రీ స్వరణ్‌సింగ్ చెప్పారు.

సమదేశం ఇప్పుడు కనకరకాల విమానాలను తయారు చేయుచున్నదనీ, విడిభాగాలు, మందుగుండు సామగ్రి విషయంలో మన దేశం స్వయం సమృద్ధిని సాధించినదని ఆయన ప్రకటించారు.

అణ్వస్త్రాల ఉత్పత్తి

మనదేశం అణ్వస్త్రాలను తయారు చేయాలని లోకసభలో నేడు పెక్కుమంది సభ్యులు గట్టిగా చెప్పారు.

శ్రీ సమర్‌గుహ (సి.ఎస్.పి) మాట్లాడుతూ, భారత్‌కు అవసరమైన సమరసామగ్రి, అణ్వస్త్రాన్ని తయారు చేయగల సాంకేతిక పరిజ్ఞానం కలదని, అందులేని పి రోషినా, నాగసాకీలలో ప్రయోగించిన శక్తిగల అణుబాంబులను రు. 25 లక్షల ఖర్చుతో హైదరాబాదులో తయారు చేయవచ్చునని అన్నారు.

చైనా అపారంగా ఆయుధశక్తిని పెంపొందించుకొనడంవల్ల పెక్కుమంది సభ్యులు ఆందోళన ప్రకటించారు.

నేడు లోకసభలో జరిగిన కార్యక్రమాలను త్రివిధ బలం అధిపతులు, ప్రేక్షకుల గ్యాలరీలో కూర్చుని తిలకించారు.

రాజస్థాన్ యు.పి.లో అధికార కాంగ్రెసు గెలుపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28 : రాజస్థాన్ ఉపఎన్నికలలోను, ఉత్తరప్రదేశ్ శాసన సభలకి రెండు సంవత్సరాల కొక పర్యాయం జరిగే ఎన్నికలలోను అధికార కాంగ్రెసు అభ్యర్థులు గెలుపొందారు. పార్టీ పర్శాలవారు ఉత్సాహంగా ఉన్నారు.

రాజస్థాన్‌లోని టోంకు, జాన్సీ—పోమీపూర్ (యు. పి) స్థానిక సంస్థల నియోజకవర్గాలలో కాంగ్రెసు అభ్యర్థులను దించి అధికార కాంగ్రెసు అభ్యర్థులు శ్రీ సురేంద్ర సింగ్, శ్రీ బలబీర్‌సింగ్‌లు గెలుపొందారు. పి. బి. గుప్తా అనువరుడు శ్రీ మంగల ప్రసాద్ పరాజయం పొందారు.

అధికార కాంగ్రెసు కార్యదర్శి శ్రీ హెచ్. ఎస్. బహుగుణ రాజస్థాన్ ముఖ్యమంత్రిని, పి. సి. సి. అధ్యక్షుని అభినందించారు.

ఉత్తరప్రదేశ్ ఎన్నికలలో జనసంఘం అభ్యర్థులకు డిపాజిట్లు కూడా గట్టుతలేనాయి.

రాజస్థాన్ శాసన సభకు జరిగిన రెండు ఉప ఎన్నికలలోను అధికార కాంగ్రెసు పార్టీ అభ్యర్థులు గెలుపొందారు. టోంకు, జహీరాబాద్ స్థానాలను గెలుచుకుంది.

తారు పడియిమెన ఎడ్వర్డ్-7 విగ్రహం

మద్రాసు, ఏప్రిల్ 28 : మద్రాసు నగర సుప్రభాగంలోనిమువుంట్‌రోడ్‌లో వున్న 62 సంవత్సరాలనాటి ఎడ్వర్డ్—7 రాజవిగ్రహం నిన్న తారు కారుతూ అత్యంత దయనీయ పరిస్థితిలో వున్నది.

గుర్తు తెలియని దుండగు లెవరో ఒక తారు డబ్బాను విగ్రహం కిరీటంపైన పోర్లించి పోయారు. నేడు ఎండవేడికి డబ్బాలోని తారు కరిగి ఆ దుండగులు తలపెట్టినకార్యం పూర్తయింది. తారు శిలా విగ్రహం ముఖం మీదుగా క్రిందికికారుతుండడం కన్పించింది. పోలీసులు నిన్న మధ్యాహ్నం తారు డబ్బాను అక్కడినుంచి తీసివేశారు.

నిన్న రాత్రి కొందరు కార్మికులు కిరసనాయిలుతో శిలా విగ్రహంమీద తారును తుడిచి వేశారు.

కొన్ని వారాలక్రితం ఒక రాజకీయ పార్టీ పూరెగింపు ఎడ్వర్డ్—7 విగ్రహం ప్రక్కగా పోయింది. ఆ పూరేగింపు జరిగిపోయిన తరువాత ఎడ్వర్డ్—7 రాజ చేతిలో కత్తి సుత్తి వున్న ఎర్ర జెండా ఎగరడం కన్పించింది ఈ విగ్రహం రాజాజీ హాలుకు అభిముఖంగా వున్నది.

రాజభరణాల రద్దు బిల్లు

పార్లమెంటు ప్రస్తుత సమావేశంలోనే ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28 : రాజభరణాల రద్దుకు సంబంధించిన బిల్లును కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు ప్రస్తుత సమావేశంలోనే ప్రవేశపెడుతుంది.

ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో వున్నట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలియవచ్చింది.

రాజభరణాల సమస్యను మొదట సుప్రీం కోర్టుకు నివేదించాల్సి సూచనను ప్రభుత్వం ఇదివరకే ప్రతిపాదించింది.

హైదరాబాద్ కార్పొరేషన్ సమావేశం తిరిగి వాయిదా

పరిశీలకాంశాల తర్జుమాపై గలభా: సమైక్యతావాదుల వాకౌట్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 28 :

హైదరాబాద్ నగరపాలక సంఘం సర్వసభ్య సమావేశం గందరగోళం మధ్య తిరిగి వాయిదా పడింది.

సూపరింటెండింగ్ ఇంజనీరు పదవిని రద్దు చేస్తూ నగరపాలక సంఘం తీర్మానాలు చేసిన దరిమిలా, ఆ పదవీ కాలాన్ని పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వు చేసి వున్నది.

నిన్నటి సమావేశం కేవలం ప్రారంభమైంది. గతవారం ఇమాంపురు, జయగుడా మలాల ఏడాది పాటు పొడిగిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను గురించి చర్చించడానికి నిన్న ఒక ప్రత్యేక సమావేశం జరిగింది. నగరపాలక సంఘానికి కొన్ని షరతులతో ప్రభుత్వం గ్రాంటుగా యిచ్చిన 40 లక్షల రూపాయల విషయం కూడా ఈ సమావేశం పరిశీలకాంశాలలో ఉన్నది.

అంతకు ముందు సమావేశం శనివారం నాడు జరిగింది.

సూపరింటెండింగ్ ఇంజనీరు పదవిని రద్దు చేస్తూ నగరపాలక సంఘంలోనూ తీర్మానాలు చేసిన దరిమిలా, ఆ పదవీ కాలాన్ని పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వు చేసి వున్నది.

నిన్నటి సమావేశం కేవలం ప్రారంభమైంది. గతవారం ఇమాంపురు, జయగుడా

(మిగతా 3 వ కాలంలో)

ఈ రైతులు ప్రతివారూ పొందియున్నదేది ?

వర్డింగ్టన్-సింప్సన్ పంపుసెట్టు ద్వారా సుభిక్షత.

నేడు దేశమంతటా రైతులు ఒక మాదన సుభిక్షతను పొందుతున్నారు. ఈ సుభిక్షతకు దోహదం చేస్తున్నవి నమ్మకమైన వర్డింగ్టన్-సింప్సన్ పంపులు. ఇవి బెస్ట్ అండ్ కంపెనీ వారిచే తయారు చేయబడినవి.



బెస్ట్ అండ్ కంపెనీ వారు రైతులకు నిజంగా వరప్రసాదమైన 'మానోబ్లాక్' పంపు సెట్లతోసహా ప్రతి అవసరానికీ అనువైన పంపుల శ్రేణిని అంద జేస్తున్నారు. వర్డింగ్టన్-సింప్సన్ పంపులు అడుగడుగునా తనిఖీతో అతిజాగ్రత్తగా తయారు చేయబడుతున్నవి. ప్రశస్తమైన మా విక్రయానంతరపు సర్వీసు దేశమంతటా ఉన్నది. వీటన్నిటికీతోడు మా నిపుణుల సలహా మీకు కొనడానికి ముందుగనే కూడ లభిస్తున్నది.

Focus. BC. 191 Tel (a)

BEACON

బెస్ట్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
(స్థాపితం : 1879)
13/15. వాల్ టాక్స్ రోడ్, మద్రాస్-1
బ్రాంచీలు :
•183/184, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్-3
•27-23-24, గోపాలకృష్ణ రోడ్ గవర్నరు పేట, విజయవాడ-2
•ట్రెగ్గ్ రోడ్డు, పోస్టు స్ట్రీట్, విశాఖపట్నం.

తెలివైనవారు ఎల్లప్పుడూ ముందుకు చూస్తారు....ముందర నుంచే తమ అవసరాలకోసం అదా చేసుకుంటారు .. దాని వల్ల వారికి భవిష్యత్తును ఎదుర్కొనేందుకు ఎక్కువ ధీమా కల్గుతుంది...మీరు కూడా క్రొత్త జాతీయ పొదుపు మొత్తాల సర్టిఫికెట్లలో ముందుకు చూడగలరు...

7.సంవత్సరాల జాతీయ పొదుపు మొత్తాల సర్టిఫికెట్లు యిప్పుడు మూడు వరసవరల్లో వస్తున్నాయి. ప్రతిదీ కూడా ఏటేటా ఆకర్షణీయమైన వడ్డీయిస్తాయి... అంతేకాకుండా కొన్ని పరిమితుల్లో రాబడి పన్ను మినహాయింపు సౌకర్యాలు, సంపద పన్ను లాభాలూ కూడా లభిస్తాయి.

•2వ విడుదల...100 రూ॥ ది 7 ఏళ్లలో 141 రూ॥ ఐ అవుతాయి. పన్ను విధింపబడుటంటే దాదాపు 5% చక్రవడ్డీ. (5½% నికర వడ్డీ)
•3వ విడుదల ..పన్ను విధింపబడుటంటే 5% వడ్డీ
•4వ విడుదల ..పన్ను విధించే 7½% వడ్డీ
•వడ్డీ ఏలా చెల్లిస్తారు.
వడ్డీ మీద ఒక సంవత్సరంలో 3000 రూ॥ల పరకూ-అంటే బ్యాంకింగు మొదలైనవాట్లో డిపాజిట్టులమీద వడ్డీతో కలవుపుని, పన్ను మినహాయింపు సౌకర్యం పొందవచ్చు.

వొత్తివివరాలు అన్ని పోస్టు ఆఫీసుల్లోను, జిల్లా నేషనల్ పేవింగ్సు లర్గనైజర్ల వద్ద లభిస్తాయి.
జాతీయ పొదుపు మొత్తాల వ్యవస్థ

ఆదాచెయ్యటం యిప్పుడు ఎక్కువ లాభదాయకం

70/11

గంటల పంచాంగం

శ్రీ సాధారణనామ సం. చైత్ర బ. అష్టమి 1970 సం. ఏప్రిల్ 29, బుధవారం బుధ. అష్టమి : వ. 9.44, శ్రవణం : వ. 1.42, వర్జ్యం : సా 5.28 మొదలు 6.58 వరకు.

1970 సం. ఏప్రిల్ 30 గురువారం గురు. నవమి: ఉ. 7.35, దశమి : తె.5.25, ధనిష్ట : వ.12.19, వర్జ్యం: సా. 7.06 మొదలు 8.36 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
వరవర యాప్రియము తన మనంబునకగు దా
నొరులంకన సవి సేయ కునికి
పరాయణతను పరమ ధర్మపథముల్ కిట్టెన్
(మహాభారతము)

శ్రీ సాధారణ నామ సం. చైత్ర బ. అష్టమి బుధవారం.

తెలంగాణా వ్యవహారం

తెలంగాణా వ్యవహారాన్ని ఏవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కారం చేయదలచుకున్నదీ ఇంతకాలం అయినా తెలియరాకుండా ఉన్నది. కొంత మంది ముఖ్య అధికార స్థానాలలో ఉన్నవారు ప్రధాన మంత్రి అష్ట సూత్ర ప్రణాళికతో, భార్గవ సంఘం నివేదికతో ప్రాంతీయ సంఘం అధికారాలను విస్తరింపడంతో ఆ సమస్య పరిష్కారం అయిపోయిందని, అయిపోగలదని ముఖ్యంగా ప్రధాన మంత్రి అష్ట సూత్ర ప్రణాళిక తు. చ. తప్పకుండా అమలు జరిగితే చాలునని చెబుతున్నారు.

కాని పరిస్థితి చూస్తే ఆ పద్ధతులలో ఏ ఒక్కటీ కూడా ఈ తెలంగాణా సమస్యకు పరిష్కారాన్ని సాధించి పెట్టకపోగా దానిని మరింత తీవ్రతరం చేస్తున్నట్లు గోచరిస్తుంది. అందుకు తరిగి తెలంగాణాలో ఉద్యమం ప్రారంభం కావడం ఒక్కటేగాక, శ్రీ నూకల రామచంద్రారెడ్డి వంటి నాయకులు ఆ ఉద్యమంలో పాల్గొనడం వరకు పరిస్థితి పరిణమించింది అంటేనే ఆ పరిస్థితి యొక్క తీవ్రత విదితం అవుతున్నది.

తెలంగాణా ఉద్యమం ప్రారంభం అయి నడిచి ఉబ్బుత్గిన అనంతరం పరిస్థితులను సమీక్షించినా ఈ వ్యవహారం అనుపాలతో పరిష్కారం అయ్యేది కాదని ఆ పరిష్కారానికి తగు మార్గాన్ని గూర్చి నిష్కర్షగా అయిన ఆలోచన జరగడం లేదని కాలయాపన చేస్తే పరిస్థితి సడ్డుకుపోతుందని కేంద్రంలో నేమి, రాష్ట్రంలో నేమి అధికార స్థానాలలో ఉన్నవారు భావిస్తున్నట్లు కన్నది

మొదటి ఉద్యమం వెల్లువ అనంతరం పరిణామాలలో అదివరకు ఐక్యరాష్ట్రాన్ని కోరుతూ వచ్చిన ప్రసిద్ధ నాయకులు కొందరు ప్రత్యేక తెలంగాణా వాదంవైపునకు తిరిగిన పద్ధతి స్పష్టంగా కన్పిస్తున్నది ఈ పరిణామం యొక్క లక్షణాన్ని అధికారంలో ఉన్నవారు బాగా అర్థం చేసుకొన్నట్లు తోచడంలేదు ఆ పరిణామం రాష్ట్రం ప్రజలకు రాష్ట్ర ప్రజలను ప్రాంతం వారిగా దూరం చేయడమేగాక తెలంగాణాలో కూడా విపరీతాలు తెచ్చిపెట్టగలిగేదిగా రూపు కడుతున్నది అనగా రాష్ట్రంలో ఐక్యతాసాధకులు అందుకు పంజరంగా పరిణమించే లక్షణాలు కలిగి ప్రకాశిస్తున్నది.

ఇప్పుడు ప్రారంభమైన కొత్త ఉద్యమం యొక్క పరిపేషణం ఇదే అందువల్లనే తక్కిన పరిష్కార మార్గాలు తెలంగాణా సమస్యను ఒక పద్ధతిలోనికి తీసుకురాలేక పోగా దానిని విషమ స్థితికి చేరుస్తున్నాయా అనిపిస్తున్నది.

ఉద్యోగుల విషయం మాచినా అచ్చట కూడా ఈ సమస్య నానాటికీ జటిలమవుతున్నది తెలంగాణా ఉద్యోగుల యూనియన్ సచివాలయ విభాగం వారి ఇటీవలి ప్రకటనలు చూస్తే ఆ సంగతి ఎట్లా ఉన్నదో బోధపడుతుంది ప్రాంతీయ ప్రాతిపదికను ఉద్యోగులకు ప్రమోషన్లు ఇచ్చే పద్ధతి ఎంతవరకు రాజ్యాంగ విహితము అన్నది అనుమానగ్రస్త విషయం అయిపోయింది అనగా కొత్త ఆలోచన అన్నదే ముందుకు రావడం లేదని అర్థం ఇక విచిత్రం ఏమంటే ఇచ్చట రాష్ట్ర ప్రభుత్వం తనసిబ్బంది మధ్య ఏర్పడిన ఈ రకమైన వివాదాన్ని పరిష్కరించడానికి మార్గం తోచక బాధపడుతున్నది మరి రాష్ట్రం మొత్తం మీద విస్తృతంగా వ్యాపించి ఉన్న ఒకానొక భావాన్ని గురించి ఏమి చేయవలసి ఉంటుంది అన్న ప్రశ్న సహజంగా ఉదయిస్తుంది.

రాష్ట్రంలో అధికార స్థానాలలోవున్న వారిఆలోచనలు ఏవిధంగా ఉన్నదీఅని యోచిస్తే సర్వము కేంద్రం చెత్తిన పెట్టి వారు ఏదో చేస్తారు అన్న ధోరణిని అవలంబించి చేతులు కడుక్కుంటున్నారా అని పిస్తుంది ఈ ఎద్దతి యోచన అక్కడ ఉన్నదనుండి. లేక లేదనుండి. మొత్తంమీద కేంద్రం చేయుచేసుకొని చేసిన పనుల వలన పని ఏమీ జరగలేదు. ఆఖరికి మిగులునిధుల సంగతిగూడా పూర్తిగా తేలిందని అనలేము ఈ లోగా రాజకీయంగా తెలంగాణా యునైటెడ్ ఫ్రంట్, తెలంగాణా కాంగ్రెసులు అంబారా ఎర్పడిపోయినాయి ఇప్పుడు తిరిగి ఉద్యమం ప్రారంభం అయింది పరిణామాలు ఎట్లా ఉంటాయో చెప్పలేము. అందువల్లనే ఈ సమస్యకు ఏ రకమైన పరిష్కారాన్ని సాధించాలన్నా జనవాక్యం తిప్పి ఇంకో మార్గం గోదరించిదు ఉన్న రాష్ట్రం ఏర్పాటు ప్రతిపాదన వదంతులు ప్రచారంలోనికి వచ్చినప్పుడు గూడా డా చెన్నారెడ్డి అది గూడా జనాభిప్రాయమనుదెంచి తేల్చవలసిన విషయమేనన్నారు నిజం చెప్పాలంటే ఈ ఉపరాష్ట్రం ఏర్పాటు ఆలోచన అన్నదే అక్కడికంటే అది ప్రాంతీయ సంఘం పద్ధతికన్నా ఘోరమైనదని, అంతకన్నా పేరు రాష్ట్రం ఏర్పాటు పద్ధతి యోగ్యమైనదని చెప్పవలసిఉంటుంది ప్రాంతంలో గూడా రాష్ట్రం విడిపోవడమే మంచిదేమోనన్న అభిప్రాయం బలపడుతున్నట్లు కనిపిస్తున్నదీ అంటే అందుకు తెలంగాణా ఉద్యమ యాతనా పరిణామాలే గాక, ఇటువంటి వృథా భావాలుగూడా కారణమనే చెప్పవలసి ఉంటుంది అందుకే ఈ వ్యవహారాన్ని అనగా తెలంగాణా వ్యవహారాన్ని జనవాక్య పద్ధతి ద్వారా తేల్చుకొనగలిగినప్పుడే పరిస్థితి విశదంఅవుతుంది వంచాయితీ ఎన్నికల వంటి వానిలో అటువంటివి తేలవు ఎందుచేత నగా అద్చట ఆ ఎన్నిక విషయం వేరు ఈ జనవాక్యం విషయం వేరు మరి అధికార స్థానాలలో ఉన్నవారు ప్రజలు ప్రత్యేక తెలంగాణాకు అనుకూలురు కారని అంటున్నారు. కానప్పుడు వారి దృష్టిలో ఆలోచించినాడనార్యంద్వారా పరిస్థితిని చక్కదిద్దుకొనడానికి సంకోచించవలసిన పరిస్థితి లేదు రాష్ట్రంలో ఈ తెలంగాణా సమస్య పేరున ఏర్పడిన సర్వ యాతనా స్థితిని సర్వ జనాంగీకార యోగ్యమైన పద్ధతిలో త్వరితగతిని రహితం చేయవలసిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది

యువకులకు సంజీవరెడ్డి ఉద్బోధ

(మరిన పేజీ తరువాయి)

అధ్యక్షత వహించారు. శ్రీ మోహనరావు స్వాగతం పలికారు. బి. సి. కొండయ్య (ఆంధ్ర కాంగ్రెసు కార్యదర్శి) శాసన సభ్యులు శ్రీవి. వి. ఎస్. సుబ్బరాజు ప్రసంగించారు.

ఆవ్వాన మండల కార్యదర్శి శ్రీలక్ష్మీ రెడ్డి వందన సమర్పణ చేశారు.

35 ఏళ్ల క్రితం యువజన కాంగ్రెస్‌లో తన రాజకీయ జీవితం ప్రారంభించానని చెబుతూ శ్రీ సంజీవరెడ్డి తమ ప్రసంగంలో ఇలా అన్నారు: గాంధీజీ నాయకత్వంలో మన స్వరాజ్యం స్థాపించుకొన్నాము. కాని అది సామ్యం చెడకొల్పుకోడానికి మొదటి మెట్టు మాత్రమే. సుస్థిరమైన ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించుకోవడం రెండోమెట్టు. ఇప్పుడులక్షిమాంటి సమస్యలు దేశాలన్నా కూడా ఇలా తోడ సమస్యలు ఉంది. పండిత నెహ్రూ పెద్ద పెద్ద ఆశయాలతో అనేక కార్యక్రమాలు రూపొందించి అభివృద్ధికి దీజాలు నాటారు. కాని అవి ఆశించినంతగా ఫలించలేదు. ఆయన పడవులను పట్టుకొని ఎప్పుడూ వ్రేలాడలేదు. ఆతని తరువాత లాల్‌బహదూర్ శాస్త్రి అంత ప్రమాదకరంగాకపోయినా ఒకప్పుడు నాయకుడుగా, సేనానిగా పాకిస్తాన్ దురాక్రమణను ఎదుర్కొన్నారు. పండిత నెహ్రూతో ఉన్న ప్రపంచ విజ్ఞానం గాని, అనుభవంగాని, లేక లాల్‌బహదూర్ శాస్త్రిలో ఉన్న ప్రజా సన్నిహిత్వంగాని నమ్రతగాని ఇందిరాగాంధీలో లేక పోవడమే ఈ నాడు దేశం ప్రమాదస్థితిలో ఉండటానికి కారణము. ఒక్కొక్కరిలో ఒక్కొక్క రకమైన అబద్ధాలుచెప్పే సామి శ్రీమతి ఇందిరా గాంధి. ఆ అబద్ధాలను వమ్ముకంగా చెప్పి నమ్మేట్టు చేయగల దిట్టకూడా ఆమె. సంస్థా కాంగ్రెసు నాయకులు పదవి రాలేదని బాధపడుతున్నవారుకారు; అనేక పదవులు అక్రమించి తిరస్కరించినవారే. ప్రధాని ఎన్నికల్లో అభ్యర్థించినకూడా పదవి తమకులభించక లేదని నిరాకరించగల త్యాగశీలురు అని ఆయన వివరించారు.

జిల్లా యువజన కాంగ్రెసు సభ సంగతి ప్రస్తావించి, నూతన జిల్లా ఏర్పడిన తరువాత ఆ నూతనత్వం ఏమిటో చూద్దామని ఇక్కడికి వచ్చామని పార్కాపురం ప్రాంతము ఎంతో వెనుకబడ్డ ప్రాంతం గాబట్టి ఇక్కడ జరుగుతున్న ఈ సభకోసం పెట్టిమీటులో ఈరోజు ఎంతోపనిఉన్నాకూడా సభ నాయకునితో చెప్పి అనుమతి తీసుకొని ఇక్కడికి వచ్చాను కాని ఇక్కడ నూతనత్వం ఏమీ కన్పించడం లేదని అంతా పాతగానే ఉన్నదని అన్నారు.

బి. సి. కొండయ్య మాట్లాడుతూ ప్రజాజీవితంలో ఏర్పడ కాలుష్యాన్ని కడిగివేయు పనుల్లో యువకులేనని వారు సమీకరులు కిగిలి ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రపతి కేసు: ఉఫారి వాదం

(మరిన పేజీ తరువాయి)

చౌధురి, పరుమ్మద్, శ్రీమతి తారకేశ్వరి సిన్హాల సాక్ష్యం గురించి ప్రస్తావిస్తూ శ్రీ సంజీవరెడ్డి శీలిన్ని విమర్శించే కరపత్రం గవర్నమెంట్ కేంద్ర హోంలో కొందరు వ్యక్తులు పంచిపెడుతుండగా తాము చూసినట్లు వారు తమ సాక్ష్యంలో ఎక్కడా చెప్పలేదని శ్రీ ఉఫారీ చెప్పారు.

ఈ కరపత్రం గురించి పార్లమెంట్ కేంద్రహాలులో ఎంతో చర్చ జరిగిందని, శ్రీ పాటిల్ తమ సాక్ష్యంలో చెప్పారని, కాని కరపత్రం పంచిపెడుతుండగా తాము ఎవరినీ చూసినట్లు ఆయన చెప్పలేదని శ్రీ ఉఫారీ అన్నారు.

శ్రీయుతులు జగ్‌జీవన్‌రామ్, ఎ. కె. గుజాల్, యూసఫ్‌సలీమ్ వంటివారు ఈ కరపత్రం పంచిపెట్టినట్లు దరఖాస్తులో ఆరోపించబడిందని ఆయన చెప్పారు.

కరపత్రంపంచిపెట్టి శ్రీ జగ్‌జీవన్‌రామ్‌కు సంబంధం వుంటే, శ్రీ పాటిల్ ఆ విషయం కోర్టులో చెప్పక పోవడం సాధ్యమేనా? అని ఆయన ప్రశ్నించారు. ఈ కరపత్రం సర్వత్రా చర్చనీయాంశమైందని మాత్రమే శ్రీ పాటిల్ చెప్పారని, వందలాదిమంది దానిని గురించి చర్చించుకుంటూ వుండ వుంటే కరపత్రాలను పంచిపెట్టిన వారి పేర్లను శ్రీ పాటిల్ కనుగొని వుండేవారని శ్రీ ఉఫారీ వాదించారు.

రాజకీయ వ్యాఖ్యానం

యంగ్‌టర్క్‌లపై సాగుతున్న దాడి

చక్రం తిరిగి తిరిగి మళ్ళా వెనుదటికే వచ్చింది. క్రిందటి జూలైలో ఏ.ఐ.సి.సి. వె సమావేశం సమావేశానికి ముందు లంఖభక్త కాంగ్రెసు ఏ స్థితిలో ఉన్నదో ప్రస్తుత కాంగ్రెసు ఈ నాడు సరిగ్గా అదే స్థితిలో ఉన్నది. కాంగ్రెస్(ఆర్)లో తిరిగి ఒత్తిడి తిరిగి ఒత్తిడ్తాంది. శ్రీమతి గాంధి సోషలిస్టు నినాదాలు కొనసాగిస్తూనే వుంటారు. సోషలిజం ఎంతో మంచిదే - అయితే దానిని విస్తృతమైన చర్యలు, పథకాలతో అనుసరించవలసివస్తుంది. మాటలే అది మంచిది.

ఉన్నావంటుడైన ఉపమంత్రి, నరసింహన్ మాజీ సంస్థానాధీశుడు అయిన శ్రీ భగవాన్ ప్రకాశ్‌సింగ్‌పార్టీ దోరణిని పడుగట్టడానికి సాయి పడ్డారు. యంగ్ టర్క్‌లపై దాడి సాగించే రూపంలో ఆయన తిరుగుబాటు జరుపుతున్నారు. ఆయన తిరుగుబాటు జెండా, కృతజ్ఞతలైన శ్రీమతి గాంధి పార్టీ సభ్యులు సుస్థిరమైన అనుమతుల వలన వరణంలో ఊగా గాలి తెగురుకున్నది. మాజీ నరసింహన్ రాజా యంగ్‌టర్క్‌లపై సాగిస్తున్న దాడిలో విజయాన్ని సాధిస్తున్నారు.

యంగ్ టర్క్‌లు తమ భూమికను తెలియచేశారు. వెనకటి రోజుల్లోని శ్రీమతి గాంధి కిచన్ కేబినెట్ మారిరిగానే వీరు కూడా చర్చలలో కనువారుగై పోవచ్చు ఉంది. వీరిలో తెలివైనవారు అప్పుడే తమకు యంగ్‌టర్క్‌లతో సంబంధం లేదని ప్రకటిస్తున్నారు. జానిఖాన్ మంత్రులతో సహా పార్లమెంటు ఉభయ సభలలో దమను మందికి తక్కువ లేరు. ఈ కలగాపులగం గందరగోళం ఒక్క శ్రీ చంద్రశేఖర్ (సింగ్) మాత్రమే ఈ దాడి అనంతరం చెక్కుచెదరకుండా నిలబడి ఉండవచ్చును. శ్రీ భగవాన్ ప్రకాశ్ సింగ్ మిగతావారి సందరినీ దుయ్యబడుతూ ఈయన ఒక్కడినే పొగడుతున్నారు. వారిలో పీకక చెప్పిపెట్టి ఒక రాజకుటుంబీని తన పక్షానికి తెచ్చుకోవడమే ఆయన ఉద్దేశం.

• • •

యంగ్ టర్క్‌ల పై జరుగుతున్న దాడిలోను, పార్టీని ఎదుర్కొంటున్న పెద్ద సమస్యలలోను రాజభరణాల సమస్య పెనుభూతం అయింది. అది అనివార్యం. రాజ భరణాలను రద్దు చేయాల్సిందే అంటే ఎవరికీ ఎలాంటి అభ్యంతరాలు లేవు. కాని ఆ రద్దు ఎలా ఉండాలి అనేదే ప్రశ్న. రాజ భరణాలను రద్దు చేయాలని మాజీ సంస్థానాధీశులు కోరుతున్నారు. మాజీ సంస్థానాధీశులు తమ గౌరవ మర్యాదలను గూర్చి తలపోసుకుంటున్నారు. శ్రీ భగవాన్ ప్రకాశ్ సింగ్‌కు పార్టీలోని ఆయన సహచరుల ప్రకటనలు లభిస్తున్నాయి. ఇటు ఈ లక్ష్యానికి కృషి చేయడానికి మాజీ సంస్థానాధీశుల సంఘం ఆయనకు గట్టి మద్దతును ఇస్తున్నది.

శ్రీమతి గాంధి పార్టీలో లభిక సంఖ్యాకులు, సోషలిస్టు బ్లాకులు తారుమారు చేసిన పరిస్థితిని తిరిగి యథాస్థితికి తేవలన్న లక్ష్యానికి తత్వాతే రాజభరణాల సమస్య ప్రాముఖ్యత సంతరిస్తున్నది. రాజభరణాలను సంపూర్తిగా రద్దు చేయాలన్న ప్రభుత్వ పథకాన్ని విపులం చేయడానికి తమకు వలవురి అండదండలు, సానుభూతి ఉన్నట్లు మాజీ సంస్థానాధీశులు బుజాలు చేసుకున్నారు. కాని తక్షణ సమస్యలను అలా ఉంచితే, మాజీ సంస్థానాధీశులు, రాజపుత్రులలో ఒక కొత్త పార్టీ ఒకటి సృష్టించబడుతున్నది. శ్రీమతి గాంధి మాజీ సంస్థానాధీశులను మంచి చేసుకుంటే (అదే తమ సంకల్పం కూడా), వచ్చే జనరల్ ఎన్నికల్లో పోటీ చేయడానికి వారు తమకు కాంగ్రెసులోనే ఉండ పోవచ్చును. ఎన్నికల తర్వాత మాజీ సంస్థానాధీశులు, రాజపుత్రులు చేరి, భారత రాజపుత్రులు ఏకం కావాలి అనే నినాదంతో ఒక పార్టీ ఏర్పాటు చేసుకోవచ్చును.

తమ పరిధి వ్యవలేదిని కానని శ్రీమతి గాంధి పలువురు మాజీ సంస్థానాధీశులకు నమ్మించినట్లు కనపడుతున్నది. కాని వారి పట్ల తనకున్న సానుభూతిని ఆమె ఇప్పుడు క్రియలోకి అనువదించాల్సి ఉన్నది. కేంద్ర నాయకత్వంలో ప్రస్తుతం ఉన్న సమీకరణాలు బట్టి, ఆమె ప్రతి చర్యను జాగ్రత్తగా ఆలోచించుకున్న పిమ్మట మాత్రమే క్రియలో పెట్టగలరు. కేంద్ర కాలం పాటు ఈ సమస్యలు వలువడాలేని ఉండడానికి పార్టీలోని వలవారగం ఉభయ ప్రదేశాలైదిగా ఉన్నది. కాని శ్రీ చవ్‌కు తమను పూర్తిగా గంగలో ముంచారని అని పించకుండా ఉండాలంటే ఆమె ఆయనను మాజీ సంస్థానాధీశులతో కొత్త రాజకీయ చర్చలలోకి తీసుకొచ్చి పెట్టాలి. శ్రీమతి గాంధికి ప్రత్యామ్నాయంగా తిరిగి పలువురిని తెచ్చుకోవడం ఎప్పుడు ఉండవలసింది. ఆ కార్యాన్ని వారే పూర్తి చేయవచ్చును.

పార్టీలో యంగ్ టర్క్‌ల పట్ల అగ్రహం చేశాలు ఉన్నాయంటే అవే కారణాలు ఉన్నాయి. వారిలోన్ను పలువురు బలపడి గట్టి, వారిలోన్ను అదుపయాయిల సంఖ్యకూడా పెరుగుతూ వారిపట్ల విరోధమైన శత్రుత్వం చూపించడం పలువురికి కోపకారణమైంది. పార్టీ నిర్వహణలో అవకాశాలేగా వస్తున్న ఎన్నికలు కూడా యంగ్ టర్క్‌లు తారుమారు చేస్తున్నారు. వ్యక్తుల తరపున, వర్గ ప్రయోజనాలకు పనిచేస్తున్న పత్రికలు బృందాలు పారంపర్యమైన తమ పలుకుబడిని వినియోగించలేక పోతున్నట్లు తెలుస్తున్నాయి. అందువల్ల పలువురు, టర్క్‌లను యువ కులను, మునిలి వారిని కూడా ప్రమాదకరమైన పరుకుగా భావిస్తున్నారు.

యంగ్‌టర్క్‌ల దోరణి కేంద్ర నాయకత్వాన్ని ఎక్కడ వదిలి పెడుతుంది? మాజీ సంస్థానాధీశుల లెక్క ప్రకారం శ్రీమతిగాంధి తమకు వ్యతిరేకిగా ఉండటంకన్న ఎక్కువగా తమ పక్షానే ఉన్నారు. శ్రీ చవన్ స్పష్టంగా వారిని వ్యతిరేకిస్తున్నారు. శ్రీ జగ్జీవన్‌రాంకు

శ్రీ ఎన్. విహాల్‌సింగ్

తమ పేరుకు మచ్చ తెచ్చిన యంగ్ టర్క్‌లను ఒక మాజీ సంస్థానాధీశుడు ఓర్చుకోండుడూ ఉండటం సంతోషాన్ని కలిగిస్తుంది. ఆయన ఇటీవలి ప్రకటనల దోరణి ఎలా ఉన్నప్పటికీ ఆయన బహుశా పార్టీలో కుదిరే లంగీకారాన్ని బట్టే నడుచుకుంటారు. శ్రీ డి. పి. మిశ్రా మాజీ సంస్థానాధీశులకు వారికి అర్హులైనదే వారికి గౌరవంగా ఇవ్వాలని కోరినవారి పక్షంలో చేస్తారని ఆసుకోవచ్చును.

శ్రీ దినేష్‌సింగ్ విషయానికి వస్తే, పార్టీ దోరణి తమ విన్నపాన్ని నిష్పక్షికంగా విన్నారని మాజీ సంస్థానాధీశులు చేసిన విజ్ఞప్తి పట్ల ఉన్న ప్రతికూలమైన సానుభూతి ఆయనకు సహజంగానే బలాన్ని తెచ్చి పెడతాయి. రాజకీయ ప్రవచనంలో శ్రీ దినేష్ సింగ్ తన బలాన్ని పెంచుకోవడానికి చూస్తున్నారు. మాజీ రాజపుత్రులు ఏకమై ఒక అంశంగా తలెత్తే ఆశ ఇప్పుడు కనబడుతూ వుండటంతో నిజాంశాంగ మంత్రి అధికార స్థావరాన్ని నిర్మించుకోవడానికి యత్నించవచ్చును.

• • •

కాంగ్రెసు (సం)కు మిగిలిన రెండు కోటలో ఒకటైన గుజరాత్‌పై దాడి జరుగుతున్నది. అక్కడ ప్రభుత్వం కూలిపోయి ప్రమాదం ఏర్పడింది. స్వతంత్ర పార్టీ కేంద్ర నాయకత్వానికి ఇది పలు సమస్యలను తెచ్చి పెడుతున్నది. పార్టీ జాతీయకత్వానికి గుజరాత్‌తో ఏర్పడిన సమస్యలు మార్గాలు ఉన్నాయనేది స్పష్టమే. శ్రీ సి. సి. దేశాయ్‌ను పెళ్ళగొట్టడంద్వారా గుజరాత్ పార్టీ విభాగంతో తలపడే అవకాశాన్ని తప్పించడం జరిగింది. హితేంద్ర దేశాయ్ ప్రభుత్వాన్ని పడగొట్టాలని గుజరాత్ విభాగం మనసారా కోరుకుంటున్నది. ఆ కోర్కె సఫల్యానికి కృషిచేయడానికి అనుమతించి పోట్లాట రాకుండా తప్పించుకోవడం జరిగింది.

స్వతంత్ర పార్టీ కేంద్రనాయకులు తమ గుజరాత్ విభాగానికి ఇప్పుడు ఒక వరుస ఆదేశ సూత్రాలను రూపొందించారు. గుజరాత్ పార్టీ విభాగం, శ్రీమతి గాంధి కాంగ్రెసు సహాయాన్ని తీసుకొని పక్షంలో ఆమె పార్టీ విధానాలను అనుసరించని పక్షంలో ప్రభుత్వాన్ని పడగొట్టే కృషి సల్పవచ్చును. బైటి నుండి కాంగ్రెసు (కొత్త) సహాయాన్ని తీసుకోవడం అన్నది పరంపరగా వస్తున్నదే. అందువల్ల ఈ పనికి ఒప్పుకున్నారు హితేంద్ర దేశాయ్ ప్రభుత్వాన్ని పోడిస్తే పదవి, అధికారం చేపట్టే అవకాశాల వల్ల తమ పక్షంలో కొత్త సభ్యులు వచ్చిచేరడం వల్ల మెజారిటీ ప్రభుత్వంగా మారే దాకా తమ పార్టీ మైనారిటీ, ప్రభుత్వాన్ని నడిపించవచ్చునని ఢిల్లీలోని స్వతంత్ర నాయకులు ఆశిస్తున్నట్టు కనబడుతున్నది.

స్వతంత్ర నాయకత్వానికి ఉన్న ఇబ్బంది ఏమిటంటే గుజరాత్‌లో తమ పార్టీ సభ్యుల దోరణి, కొత్త కాంగ్రెసు దోరణి కలిసి పోతున్నాయి. జనరల్ ఎన్నికల్లో కాంగ్రెసు (సం)తో ఒక ఒప్పందానికి రావాలన్న తన జాతీయ లక్ష్యాన్ని గుజరాత్ పార్టీ విభాగం కోర్కెలతో ఎలా సమన్వయం చేయగలదో తెలియక స్వతంత్ర నాయకత్వం తికమక పడుతున్నది. గుజరాత్ సంస్థలతో శ్రీమతి గాంధి కాంగ్రెసుకు లభించిన అధికారంతోడి కాస్త కుండా ఉంటే మార్గం స్వతంత్ర పార్టీ ప్రభుత్వాన్ని పోగొట్టడం ఒక్కటే మార్గం అని చెప్పడానికి స్వతంత్ర నాయకులు ప్రయత్నిస్తున్నారు. ఇది కాంగ్రెసు (సం)కు చేదు మాత్రే అవుతుంది.

తమ సందిగ్ధావస్థకు స్వతంత్ర నాయకులు శ్రీ హితేంద్ర దేశాయ్‌ను నిందించే దోరణిని చూపిస్తున్నారు. తమ గుజరాత్ పార్టీ విభాగం సభ్యుల పట్ల శ్రీ దేశాయ్ మరికొంత సహకారం వైఖరిని చూపించి ఉన్నట్లయితే ఆయన సురక్షితంగా అధికారంలో ఉండే వారని వారు అంటున్నారు. కాని వారి ఎం. ఎల్. ఏ. లు వారివారి నియోజక వర్గాలలో అభివృద్ధి పనులకు నిధులు, విద్యపాలు చేసుకున్నా వాటిని ఎవరూ లక్ష్య పెట్టక పోవడంతో జనరల్ ఎన్నికల్లో నామరూపాలు లేకుండా నాశనం కాకుండా తమను తాను రక్షించుకోవడానికి స్వతంత్ర పార్టీ ఎదురు పోరాటం సల్పవలసి ఉంది.

• • •

పార్లమెంటు బడ్జెట్ సమావేశానంతరం మంత్రివర్గ పునర్నిర్మాణం జరుగుతుందని భావించి మంత్రులు ఉండే కొద్ది పెద్ద ఇళ్లను ఖాళీగా ఉంచుతున్నారు. శ్రీ మొరార్జీ దేశాయ్ ఇదివరకు ఉన్న ఇల్లు ఖాళీగా ఉంది. ఈ ఇల్లు ఢిల్లీలో ఉన్నప్పుడు అబ్దుల్‌గఫార్ ఖాన్ నివాసంగా ఉపయోగించబడింది. అయితే రాజేంద్ర ప్రసాద్ రోడ్డులో ఉన్న వెంకటరమణ ఇంట్లో ఈ సారి దిగే వ్యక్తికి ఉపప్రధాని పదవి ఇస్తేట్లు కనబడుతుంది.

(స్టేట్స్‌మన్; సౌజన్యంతో

ప్రజా ప్రతినిధుల చట్టం సవరణకు త్వరలో బిల్లు

రాజ్యసభలో మంత్రి గోవిందమీనన్ వెల్లడి

ఎన్నికల కమీషనర్ సిఫార్సులపై వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27 : అనర్హత పన్నులకు పాల్పడినట్లుగా నిరూపించబడిన వ్యక్తికి ఎన్నికలో పోటీ చేసే హక్కు తొలగించబడిన పుడు, ఆ అనర్హతను తొలగించడానికి ఎన్నికల ప్రధాన కమీషనర్‌కుగల అధికారంతో సహా ఎన్నికల చట్టానికి కొన్ని సవరణలను ఎన్నికల ప్రధాన కమీషనర్ సిఫార్సు చేశారని, న్యాయశాఖ మంత్రి శ్రీ గోవిందమీనన్ నిన్న రాజ్యసభలో చెప్పారు.

ఈ సిఫార్సులను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, ప్రజా ప్రతినిధుల చట్టం సవరణకు సాధ్యమైనంత త్వరలో బిల్లు ప్రతిపాదించబడుతుందని ఆయన తెలిపారు.

"మన ప్రజాస్వామిక వ్యవస్థ పునాదులనే కదిలించి వేస్తున్న పార్టీ ఫిరాయింపులను నిరోధించేదానికి ప్రభుత్వం ఏమి చేయదలచిందని, శ్రీయుతులు మోహన్‌ధారియా, కె. చంద్రశేఖరన్, కృష్ణకాంత్ ప్రభృతులు ప్రశ్నించారు.

న్యాయశాఖ మంత్రి జవాబిస్తూ, పార్టీ ఫిరాయింపుల సమస్య పరిశీలక సంఘం సమర్పించిన నివేదిక దేశీయ వ్యవహారాల శాఖచే పరిశీలించబడుతున్నదని తెలియజేశారు.

ఈ సంఘం చేసిన ప్రతిపాదనలను, ప్రజా ప్రతినిధుల చట్టం సవరణ ద్వారా అమలు పర్చడం సాధ్యంకాదని, రాజ్యాంగాన్ని సవరించవలసి వుంటుందని, ఆయన తెలిపారు.

శ్రీమతి యశోదారెడ్డి ఒక ప్రశ్నవేస్తూ, లోకసభ సభ్యుడొకరు అవినీతి చర్యలకు పాల్పడినట్లుగా సుప్రీంకోర్టు తీర్పు యిచ్చిన తర్వాత, ఆయన అనర్హత కాల పరిమితి అయిన ఆరు సంవత్సరాలలో కొంతకాలం తీసివేసి, మధ్యప్రదేశ్‌లో ఎన్నికలు పోటీచేయడానికి అనుమతించడం జరగలేదా అని అడిగారు.

శ్రీ మీనన్ జవాబిస్తూ, 1967 లో తాము న్యాయశాఖామంత్రి అయినామని, ఆ తర్వాత అవినీతి చర్యల విషయంలో ఏ ప్రతిపాదికపైనా ఎవరికీ ఎలాంటి రాయితీ ఇవ్వడం జరగలేదని అన్నారు అలాంటి సందర్భం ఆంతకు ముందు జరిగివుంటే, సమాచారం తెల్పడానికి తమకు నోటీసు కావాలన్నారు.

సభ్యులు అడిగిన సమాచారాన్ని మంత్రి సభ పరిశీలనకు తీసుకోవచ్చునా లేదా అన్న విషయాన్ని నలుగురితో చర్చించి వాదోప వాదాలు అవసరం కూడా సభ బహిర్గత మవడానికి రాలేక పోయారు.

ఈ సమస్యపై పరిపూర్ణమయిన చర్చ జరగాలని ప్రతిపక్షవారు పట్టుపట్టి కోరారు. దీనిమీద సభాధ్యక్షులు శ్రీ జి. ఎస్. పాఠక్ జోక్యం కలగజేసుకోవడానికి ముందు చర్చ ప్రస్తావించిన శ్రీమతి సావిత్రి నిగమ్ జరగాలని మంత్రి కోరారన్నారు.

శ్రీ గోవిందమీనన్ మాట్లాడుతూ, అనర్హత తొలగించే అధికారం ఎన్నికల ప్రధాన కమీషనర్‌కు ఇవ్వబడిందని, 1967 తర్వాత అయిన ఆ అధికారం వినియోగించబడిన తెలియజేశారు. ఈ అధికారం తొలగించాల్సిన ఎన్నికల ప్రధాన కమీషనర్ ఇటీవల చేసిన సిఫార్సులపై [illegible]

లలిత కళలలో బాల బాలికలకు శిక్షణ పథకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28 : సంగీతం, నృత్యం, చిత్రలేఖనం, శిల్పకళలలో ప్రావీణ్యంగల 10–14 సంవత్సరాల మధ్య వయస్సుగల 125 మంది బాల బాలికలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు కేంద్ర విద్య, యువజన సర్వీసుల మంత్రిత్వశాఖ ఒక కొత్త పథకం తయారు చేసింది. ప్రత్యేక సంస్థలలో పరి సంవత్సరాలపాటు వయస్సుగల బాలబాలికలకు కూడా శిక్షణ గురించే విషయం పరిశీలించబడుతుంది.

విద్యాసంస్థలలోగాని, సంప్రదాయ కులైన గురువుల క్రిందగాని ఈ శిక్షణ యివ్వబడుతుంది. ప్రతిరంగంలోను ఉత్తమ సంస్థలను, ఉత్తమ గురువులను ఎన్నిక చేసి, స్కాలర్‌షిప్‌లతో ఈ బాలబాలికలకు అవకాశమిచ్చిన స్థానాలను ప్రత్యేకించి వుంచబడినదిగా కేటాయించబడుతుంది.

స్కూళ్లలో చదువుకునే పిల్లలను గనుక ఈ పథకం క్రింద ఎన్నుకోవడం జరిగితే, వారు తమ మామూలు విద్యాభ్యాసాన్ని కూడా కొనసాగించడానికి అనుమతి యివ్వబడుతుంది. ఎన్నికైన విద్యార్థి తన విద్యలో హయ్యర్ సెకండరీ పరీక్షలు పూర్తి చేసినట్లయితే ఆర్థిక సహాయం కలిగించే స్కాలర్‌షిప్ పథకాలు వుంటాయి.

ఒక్కొక్క విద్యార్థికి సగటున రెండు వేల రూపాయలు ఖర్చుకు [illegible] విధించబడుతుం

ఏజెంట్లు కావలెను

"వెయిల్డ్ వెల్‌ఫేర్ — శుభ సందేశం" ద్విభాషా (ఇంగ్లీషు మరియు తెలుగు) మాసపత్రికకు ఆంధ్రప్రదేశ్ స్టేట్‌నందలి ప్రతి జిల్లా నుండి న్యూస్ పేపర్ ఏజెంట్ల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

కమీషనులు తగు క్రింది అడ్రసు వారికి వ్రాయగోరడమైనది.

ఎడిటర్
వెయిల్డ్ వెల్‌ఫేర్—శుభ సందేశం మాసపత్రిక
ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఫార్ వెయిల్డ్ వెల్‌ఫేర్,
"శుభగృహం"
6-3-1247, సోమాజీగూడ, హైదరాబాద్-4.

[సం] డాక్టర్ వి. హరిప్రసాద్,
ఎడిటర్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టిట్ టెండరు నోటీసు నెం. 2/70—71

క్రింద పేర్కొన్న పనులకు రిజిస్టరు చేయబడిన (క్లాస్-3) కంట్రాక్టర్ల నుండి సీలు వేయబడిన టెండర్లను మేనేజింగ్ ఇంజనీరు (R & B), హెడ్ క్వార్టర్స్, వర్కర్, ఖైరతాబాద్—హైదరాబాద్ వారి కార్యాలయమునందు తేది 15—5—1970 నాటి సాయంకాలం 3—30 గంటల వరకు స్వీకరించబడి, అదేరోజు సాయంత్రం 4—00 గంటలకు తెరువబడును.

పని పేరు	టెండరు ఫారము నెం.	భద్రతకు మొత్తము	మేనేజింగ్ ఇంజనీర్ R&B	టెండరు పత్రము ఖరీదు	పని పూర్తి చేయవలసిన కాలము
1. హైదరాబాదు మునిసిపల్ మినిట్సులో హైదరాబాద్ నాగపూరు లింకు రోడ్డు కైమ్సు 130 నుండి 190 వరకు వేరింగుకోటు సీలుకోటు చేయుటకు స్పెషల్ రిపేర్సు	ఎల్. యస్.	రూ. 2,575	హైదరాబాదు రోడ్డు డివిజన్	రూ. 25—75	9 మాసములు
2. స్పెషల్ రిపేరు వర్కు వేరింగుకోటు సీలుకోటు హైదరాబాదు బీజాపూరు రోడ్డుతో 30.40 కి.మీ. నుండి 45.20 వరకు [కై. 19/0 నుండి 28/2] చేయుట	ఎల్. యస్.	8,375	—డిటో—	25—75	9 మాసములు
3. హైదరాబాదు మల్లేపల్లి రోడ్డుకు కి. మా. 32 నుండి 38.4 వరకు వేరింగు కోటు సీలుకోటు చేయుటకు [కై. 20 నుండి 24]	ఎల్. యస్.	3,050	—డిటో—	25—75	9 మాసము
4. —డిటో— కి. మీ. 44.80 నుండి 57.60 [కై. 28 నుండి 36] వరకు హైదరాబాదు మల్లేపల్లి రోడ్డుకు వేరింగుకోటు సీలుకోటు చేయుటకు	ఎల్. యస్.	6,250	—డిటో—	25—75	9 మాసము

పైన పేర్కొన్న టెండరు పత్రముల ఖరీదును ఆయా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (R & B) గారి పేరిట "U-REMITTANCES. P.W.D. REMITTANCES: (II OTHER REMITTANCES" హెడ్‌కు జమకట్టి చలాను దాఖలు చేసి తేది 6—5—70 నుండి 12—5—70 వరకు కార్యాలయము పనిచేయు సమయములలో టెండరు పత్రములను పొందవచ్చును.

ధరావత్తు మొత్తము మేనేజింగ్ గాని లేక స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌లో గాని, లేక సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో గాని, రెవెన్యూ డిపాజిట్ హెడ్ క్రింద చెల్లించిన చలానాను టెండర్లకు జత పర్చవలెను.

తదితర వివరములను పైన పేర్కొనిన ఆఫీసునుండి పొందవచ్చును.

టెండరు షెడ్యూలు కొనదలచినవారు 1—5—70 తారీకులోగా దరఖాస్తు పెట్టుకొనవలెను.

(సం) పై పద్మనాభం,
మేనేజింగ్ ఇంజనీర్ (R & B)
హెడ్ క్వార్టర్సు వర్కర్, ఖైరతాబాద్, హైదరాబాదు—A.P

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

టెండరు నోటీసు నెం. 2/1970-71

సీలువేసిన టెండరు రిజిస్టరు కంట్రాక్టర్లనుండి, మరియు ప్రసిద్ధిగాంచిన సంస్థల నుండియు, మేనేజింగ్ ఇంజనీరు పి. డబ్ల్యు. డి. (ఆర్ & బి), వరంగల్ సర్కిల్, హైదరాబాద్ వారిచే సాయంకాలము గం 3—30 లకు [భారత కాలమానము] వరకు ఈ క్రింద పేర్కొనబడిన దినమున దిగువ తెలుపబడిన పనికి కోరబడుచున్నవి.

టెండర్లు చేరిన దినమునే సాయంకాలము గం 4—00 లకు [భారత కాలమానము] టెండర్లు తెరువబడును. టెండర్లు దాఖలు చేసిన వారుగాని, వారి అనుమతి పొందినవారు కాని, టెండర్లు తెరువబడు స్థలమునకు రా అనుమతించబడుదురు.

క్రమ సంఖ్య	పని పేరు	టెండరు నెం.	భద్రతకు మొత్తము	ఎర్నెస్టు మనీ ధరావతు	పనులు మరియు ఎర్నెస్టు మనీ చెల్లించవలసిన వారి పేరు	పని పూర్తి చేయవలసిన కాలం	టెండర్లు స్వీకరించే తేదీ	టెండరు పత్రాలు కొనుక్కోవలసిన తేదీ	టెండర్లు తెరువబడు తేదీ	టెండర్లు తీసికొనా తెరవలేది
1	2	3	4	5	6	7	8		9	10
1	అమ్మంబిల్లాలో భద్రాచలం—చంద్రుపట్లరోడ్డు మీద కి.మీ. 48.90—49.50ల మధ్య మై 30/3—30/6 మధ్య) తలిపేరుపరిపై "కాజావే" కట్టుట	S/L	రూ. 14 300/-	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.డబ్ల్యు.డి. (ఆర్&బి) స్పెషల్ డివిజను, భద్రాచలం.	12 నెలలు	రూ. పై. 30—90	16.5.70	21.5.70 నుండి 23.5.70 వరకు		27.5.70

[1] టెండరు డాక్యుమెంట్లను మరియు స్పెసిఫికేషన్లను మేనేజింగ్ ఇంజనీరువారి కార్యాలయము, పి.డబ్ల్యు.డి. (ఆర్ & బి), వరంగల్ సర్కిలు, 3—6—131/1, హిమయత్‌నగర్, హైదరాబాదు—1 నుండి పైన [9] వ కాలములో కొనవచ్చు తేదీలో పొందవచ్చును.

[2] టెండరు డాక్యుమెంట్లు చెల్లు ఏ ప్రభుత్వ ట్రెజరీలోగాని లేక State Bank of Hyderabad లేక బ్యాంకులలో గాని ఈ క్రింద ఈయబడిన Head of account కు 5 వ కాలములో నమోదుపడిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పేరున చెల్లించవలెను. చెలానను అప్లికేషన్‌తో దాఖలు చేయవలయును.

"U—Remittances—Cash Remittances—Items adjustable P. W. D. office—C"

[3] ఎర్నెస్టు మనీ ధరావతును ఈ క్రింద పేర్కొనబడిన Head of account కు 5 వ కాలములో నమోదుపడిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి పేరున చెల్లించవలెను.

"T-Deposits and advances part II Department - Not bearing Interest-Revenue deposits"

[4] అదనపు ధరావతు నిమిత్తము, చెల్లించబడు బిల్లులనుండి 7½% మినహాయించుకొనబడును.

[5] టెండరు షెడ్యూళ్ళు పోస్టుద్వారా పంపబడవు.

(సం) కంకటేశ్,
మేనేజింగ్ ఇంజనీరు, పి.డబ్ల్యు.డి. (ఆర్ & బి) వరంగల్ సర్కిల్, హైదరాబాద్—1, ఆంధ్రప్రదేశ్

నిరుద్యోగసమస్యపై త్వరలో నిపుణులసంఘం ఏర్పాటు

లోక్‌సభలో సంజీవయ్య ప్రకటన: కొన్ని రాష్ట్రాలలో నీరు కూలి రేటు చాలా తక్కువగా ఉన్నాయని విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28: కొన్ని రాష్ట్రాలు నిర్ణయించిన కనీస కూలీలు దారుణంగా ఉన్నాయని హర్యానా, కేరళ మినహా ఇతర రాష్ట్రాలలో పరిస్థితి ఇదే విధంగా ఉన్నదని నిన్న లోక్‌సభలో కార్మికమంత్రి శ్రీ సంజీవయ్య చెప్పారు.

కార్మికశాఖ పద్దుపై రెండు రోజులు జరిగిన చర్చకు శ్రీ సంజీవయ్య జవాబిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన రేట్లు రు. 2.50 నుంచి రు. 3.70 వరకు ఉండగా హర్యానాలో రోజుకు రు. 2 నుంచి రు. 7 వరకు ఉన్నదని, కేరళలో రు. 4.50 అని పేర్కొన్నారు. తమిళనాడులో కనీస రేటు ఏకు పైసలనుంచి రు. 1.25 వరకు ఉన్నదని, మహారాష్ట్రలో 62 పైసల నుంచి రూపాయి వరకు ఉన్నదని చెప్పారు. మహారాష్ట్ర, తమిళనాడులలో కొన్ని ప్రాంతాలకు మాత్రమే కనీస రేటును నిర్ణయించారు.

కనీస వేతనాలను ఖచ్చితంగా అమలు చేయవలసిందని రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రం కోరినట్లు శ్రీ సంజీవయ్య చెప్పారు. వ్యవసాయ కూలీలను సంఘటితపరచడంపై జాతీయ కార్మిక పరిశీలక సంఘం చేసిన సిఫార్సులను కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నదని చెప్పారు.

వ్యవసాయ కూలీలు, పన్నుకారు రైతులు సంఘంలో అత్యంత కీలక పాత్ర వహిస్తున్నారు. బ్యాంకుల జాతీయకరణతో వీరు చిన్న పరిశ్రమలను ప్రారంభించడానికి తగు సహాయాన్ని పొందగలరనే ఆశిస్తున్నామన్నారు.

విదేశీ మూడో సంస్థలు ప్రారంభించిన స్వచ్ఛంద రిటైర్‌మెంట్ పథకం వల్ల చాలా తీవ్ర పరిస్థితి ఏర్పడిందనీ ఈ సమస్య చాలా కాలంగా ఉన్నదనీ మూడో సంస్థలేకాక, అలాంటి ఇతర సంస్థలలోని ఉద్యోగులకు కూడా వర్తించేటట్లు పారిశ్రామిక వివాదాల చట్టాన్ని సవరించాలని ప్రభుత్వం నిశ్చయించిందనీ శ్రీ సంజీవయ్య తెలిపారు.

రసాయనిత్ర పరిశ్రమలోని కార్మికులకు, నిర్మాణాలలోని కార్మికులకు, పర్మనెంట్ ఉద్యోగులకు సంబంధించిన సంఘాలు చేసిన సిఫార్సులను కూడా ప్రభుత్వం పరిశీలించగలదని చెప్పారు.

గృహనిర్మాణాల నిమిత్తం గృహ నిర్మాణ శాఖ ఏర్పాటు చేసిన రు. 200 కోట్లు ఆవర్తన నిధిని పారిశ్రామిక గృహ నిర్మాణాలకు కూడా ఉపయోగించగలరని చెప్పారు.

1969 లో మొత్తం 160 లక్షల రోజుల పని నష్టమైంది. దీనిలో ఒక్క బెంగాల్‌లోనే సుమారు 10 లక్షల రోజుల పని నష్టమైంది. జవుళి ఇంజనీరింగ్ పరిశ్రమలలోను విద్యుత్ సంస్థలలో సమ్మెలవల్ల నష్టమైన పని రోజులను గురించి ప్రభుత్వం నిజంగా ఆందోళన చెందుతున్నదన్నారు. ఈ సమ్మెల వల్ల 1969 లో దాదాపు రు. 42 కోట్ల విలువగల ఉత్పత్తి నష్టమైంది. దీనిలో 1 కోటి ప్రభుత్వ రంగానికి, రు. 41 కోట్లు ప్రయివేట్ రంగానికి చెందినది.

కేంద్ర పారిశ్రామిక సంబంధాల యంత్రాంగం సరిగా పని చేయడం లేదన్న విమర్శను ప్రస్తావించి ఈ విమర్శ సమంజసం కాదని శ్రీ సంజీవయ్య చెప్పారు. రాజీ సాధనకు కృషి చేసే యంత్రాంగం చాలా బాగా పని చేస్తోందని వివాదాలలో 58 నుంచి 63 శాతం వరకు ప్రాథమిక సంప్రదింపుల ద్వారా పరిష్కారం కుదుర్చుతోందనీ కార్మిక శాఖ నాలో ఉన్నంతవరకు ఇదే పరిస్థితి ఉండేదనీ అయితే ఇటీవల మీరుట్ లో జరిగిన కలహాలు జరిగినందున పరిస్థితి మారిందనీ చెప్పారు.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ బడ్జెటులు ప్రతిపాదిస్తూ ప్రకటించిన కుటుంబ పింఛను పథకం ఎనిమిది శాతం ప్రావిడెంట్ ఫండ్ చందాలకు 41 లక్షల మందికి వర్తిస్తుందని చెప్పారు. ప్రస్తుతం ఉన్న కార్మికులకు ఈ పథకంలో చేరడంలో స్వేచ్ఛ లేదనీ, కొత్తగా చేరే వారికి తప్పనిసరిగా ఈ పథకం వర్తిస్తుందనీ అయితే తెలిపారు. ఇప్పుడున్న వారిలో దాదాపు 75 శాతం మంది ఈ పథకంలో చేరుతారని అశిస్తున్నామన్నారు. ఈ పథకానికి ప్రభుత్వ వాటా రు. 7.5 కోట్లు అని అంచనా. ఈ ఏడాదిబడ్జెట్‌లో రు. 2 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు.

ప్రస్తుతం పని కార్మికులకు గ్రాట్యుయిటీ పథకాన్ని ప్రవేశపెట్టి రుజువైనవారికి 8 శాతం నుంచి 10 శాతానికి పెంచాలని ప్రభుత్వం నిశ్చయించిందన్నారు.

ప్రభుత్వం మరో పథకాన్ని గురించి కూడా ఆలోచిస్తున్నదనటానికి కార్మికుడు ఒక నెలలో పని చేసే 8 గంటలలోను వాని కోటాను మించి ఉత్పత్తి చేయగలిగితే, వానికి కొంత ఎక్కువ మొత్తం చెల్లించాలని ఈ పథకం ఉద్దేశం అని శ్రీ సంజీవయ్య చెప్పారు.

ఉత్తమ చిత్రంగా థాగాయకుడు

మద్రాసు, ఏప్రిల్ 28: మద్రాసు ఫిలిం ఫాన్స్ సంఘం నిర్వహించిన ఫిలిం బ్యాలెట్‌లో 1969 సంవత్సరానికి తెలుగులో ఉత్తమ చిత్రంగా కథానాయకుడు ఎన్నికయింది. ఉత్తమ నటుడుగా శ్రీ అక్కినేని నాగేశ్వరరావు (బడిపంతులు), ఉత్తమ నటిగా శ్రీమతి జమున (పూలరంగడు), ఉత్తమ క్యారెక్టర్ యాక్టర్‌గా శ్రీ నాగభూషణం (కథానాయకుడు) ఎన్నికయ్యారు.

నిరుద్యోగ సమస్యపై నిపుణుల సంఘం

నిరుద్యోగ సమస్యను పెట్టుబడులు గలిగి తక్కువ తరగతి ఉద్యోగాలలో ఉన్న వారి పరిస్థితిని పరిశీలించడానికి ప్రభుత్వం త్వరలోనే ఒక నిపుణుల సంఘాన్ని నియమించగలదనీ వారు ఈ సమస్యలను పరిశీలించి తగు సిఫార్సులు చేయగలరనీ శ్రీ సంజీవయ్య పేర్కొన్నారు.

ఫ్యాక్టరీల నిర్వహణలో కార్మిక ప్రతినిధులు తప్పకుండా వుండాలని, డైరక్టర్ల బోర్డులో కనీసం ఒక్కరైనా కార్మిక ప్రతినిధి వుండితీరాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం ఇదివరకే ఆమోదించినదని ఆయన తెలిపారు.

శ్రీ సంజీవయ్య గంటసేపు ప్రసంగించారు. కార్మిక మంత్రిత్వశాఖ కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నదన్నవిమర్శను ఆయన ఖండించారు. భారతీయ కార్మిక ఎంబాసిక చేసిన తీర్మానాల ప్రాతిపదికపైనే మా పాలసీ సాగుతున్నదని ఆయన తెలిపారు.

ఢిల్లీలో ఘోర అగ్నిప్రమాదం

ముగ్గురు పిల్లల సజీవ దహనం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28: ఇక్కడ శ్రీనివాసపురి సమీపంలో ఒక కార్మికుని గృహంలో నిన్న అగ్నిప్రమాదం సంభవించి ముగ్గురు పిల్లలు సజీవదహనమయ్యారు. వీరిలో అయిదు మాసాల పాపాయి కూడా వున్నది.



Carona షూ స్టోర్
గాంధీనగర్,
విజయవాడ (ఆంధ్ర)

ఈ క్రొత్త జోళ్లషాపులో అనేక రకములైన కనీవినీ ఎరుగని వస్తువులు మీరు ఆశించదగినంతగా లభిస్తుంది. దర్శించి వుండేలుగా ఎన్నో రకములలో మంచి మీకు కావలసినవి అంటూ షాపుకు వచ్చి ఎన్నుకొండి.

Carona Sahu Co. Ltd.
Regd. Office 221, Dadabhai Naoroji Road, Bombay 1.

కట్లర్-హామర్ మోటారు స్టార్టరును ఉపయోగించండి —ఎక్కువ పంటలు పండించండి!

అధికోత్పత్తికి పవిత్రమైన మంచినీటి పారుదల ముఖ్యంగా కావాలి. మీ నీటి సంపదను చెడిపోకుండా ఎల్లవేళలా నని చేస్తేనే ఇది సాధ్యమౌతుంది. తరచు పంప్ మోటారు పాడైక్కి కాలిపోవటంవల్ల ఆగిపోతుంది. ఇలా కాలిపోకుండా వుండేటందుకే కట్లర్-హామర్ మోటారు స్టార్టరు సహాయం చేస్తుంది.

కట్లర్-హామర్ స్టార్టరు మోటారును ఇంత తక్కువగా ఎలా రక్షిస్తుంది?

కట్లర్-హామర్ మోటారు స్టార్టర్లలోనే ప్రత్యేక రక్షణ కారిగా యుటెక్టిక్ ఎల్లోయ్ థెర్మల్ ఓవర్‌లోడ్ రిలే ఉపయోగించబడింది. ఇది మోటారు కారిపోక ముందే దానిని కనిపెట్టి మోటారునకు కరెంటు రాకుండా అపుతుంది. ఇంతేకాక ఈ స్టార్టరులోని కాయిల్ అత్యధిక మైన ఓల్టేజి మార్పులకి తట్టుకోగలదు. ఈ స్టార్టరు దుమ్ముదూరని కిటికాయిలు లక్కంటా పెట్టెలో పెట్టబడినది. అవసరమైతే ఈ పెట్టెకి తాళం కూడా వేయవచ్చును.

అందుకే కట్లర్-హామర్ మోటారు స్టార్టరునే దేశమంతటా ప్రయోజకులైన రైతులు అందరూ కావాలంటూ అర్థిస్తున్నారు!

మీకు నమ్మకమునకు ప్రతీక
కట్లర్-హామర్
ఇండియా లిమిటెడ్
ఫ్యాక్టరీ: 20/4 మథుర రోడ్, ఆల్వాయ్, హరియానా

బ్రాంచి ఆఫీసు: 8573, రాష్ట్రపతిరోడ్, మొదటి అంతస్తు, సికింద్రాబాద్-3. (ఫోన్: 76411)
ఆధ్రజడు డీలర్లు, * విజయవాడ: కిపాస్ ఇంజనీరింగ్ కంపెనీ * చిత్తూరు: పీవస్ అండ్ కంపెనీ * సికింద్రాబాద్: సికింద్రాబాద్ కమర్షియల్ కార్పొరేషన్ * విశాఖపట్నం: ఎ. కృష్ణారావు అండ్ బ్రదర్స్.



శరీర కోమలత్వానికి లావణ్యానికి
ప్రెసిడెంట్
ఆల్‌పర్పస్ పౌడర్‌నే
సర్వదా వాడండి
శ్రీ రధోడ్ ట్రేడింగ్ కం.
మద్రాసు-18

మీరు ఎచ్చట పని చేస్తున్నా

సెంట్రల్ మీతో పాటు పని చేస్తుంటుంది

మీరు పని చేయుచూ, సంపాదించుచూ, అభివృద్ధి పొందుచూ, పొదుపుటకు సెంట్రల్ బ్యాంకు యొక్క సహాయమును ఆశించండి. మీ పరిశ్రమలు పెద్దవిగా వృద్ధిపొందుటకు సహకరించే నిమిత్తం సెంట్రల్ బ్యాంకు పథకములను కలిగియున్నది. మీ పరిశ్రమలో ఉచ్చ స్థితికి వృద్ధి పొంద యోచించుచున్నయెడల సెంట్రల్ బ్యాంకుతో యోచించండి.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హెడ్ ఆఫీసు: మహాత్మాగాంధీ రోడ్, బొంబాయి-1.
వి. ఎ. పటేల్ — గవర్నరియల్
ప్రజల వద్దకు మరియు ప్రదేశములకు తరిగిపోయే బ్యాంక్

నేడే చూడండి! విజయవాడ - ఈశ్వరమహాల్లో
మ్యాట్నీతో
కోనేరు సాంబశివరావు సమర్పించు పక్షిరాజా వారి
విమల
భయంకర డిటెక్టివ్ చిత్రం!

అతి త్వరలో: రౌలంకి చిత్రమందిర్ తాడేపల్లిగూడెం

విజయవాడ ప్రాంతవాసులకు మరొక మహా తరఅవకాశం
1965 లోనే మిమ్మలను ఆనందపరవశులను గావించిన
గ్రేట్ ఓరియంటల్ సర్కస్
1-5-70 సా॥ 7 గంటల ప్రదర్శనతో
విజయవాడ .... జింఖానా గ్రౌండ్సులో
బ్రహ్మాండమైన ప్రారంభం!



డా॥ గద్దె పూర్ణచంద్రరావు గారు (విజయవాడ మున్సిపల్ చైర్మన్)
సర్కస్ ప్రదర్శనకు ప్రారంభోత్సవం జరుపుతున్నారని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము.
మహోన్నత ప్రమాణానందుకున్న మా సర్కస్ ప్రదర్శనలకు మరుగైన శిక్షణతో ఎంతో శోభాయమానంగా ప్రదర్శించడమే గాక, అనేకమైన కొత్త ఐటెమ్సు కూడా చేర్చి భారతదేశంలోని సర్కస్ చరిత్రకే కీర్తిప్రతిష్ఠల నార్జించుకున్న మా సర్కస్ ప్రదర్శనలు పిల్లలూ, పెద్దలూ చూచి ఆనందించండి.
రేట్లు పెద్దలకు స్పెషల్ క్లాసు రు. 4/-, 1వ తరగతి రు 3/-,
2వ తరగతి రు 2/- గ్యాలరీ రు. 1/-.
3 సం. నుండి 10 సం. లోపు పిల్లలకు స్పెషల్ క్లాసు రు. 2/-,
1వ తరగతి 1-50 2వ తరగతి రు. 1-, గ్యాలరీ రు 0 60 పైసలు.
ప్రతిరోజు ఉ. 9 గం. నుండి మ. 12 గం. వరకు
స్పెషల్ క్లాసు, 1వ తరగతికి అడ్వాన్సు బుకింగ్ కలదు.

ఎక్కడ
లైఫ్‌బాయ్
వున్నదో అక్కడ
ఆరోగ్యం వున్నది
LIFEBUOY for health
లైఫ్‌బాయ్
మురికిలో గల సూక్ష్మ క్రిములను కడిగివేస్తుంది
హిందుస్థాన్ లీవర్ వారి వినూత్న ఉత్పత్తి

1973-74 నాటికి అధికశక్తిగలమిగులు

భారత్ లో తయారీ: లోక్‌సభలో రక్షణ ఉత్పత్తి మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28: 1973-74 నుండి అధిక శక్తిగల మిగ్ విమానాలను మరిన్ని తయారుచేయగలిగి రక్షణ ఉత్పత్తి శాఖామంత్రి శ్రీ ఎస్. ఎస్. మిత్రా నిన్న లోక్‌సభలో ఎలా తెలియజేశారు.

రక్షణశాఖ పద్దులపై జరుగుతున్న చర్చలో ఆయన జోక్యం చేసుకుంటూ, మిగ్ విమానాల ఉత్పత్తి కార్యక్రమం సంతృప్తికరంగా సాగుతున్నదనీ, సరిగానే అన్నారు. ఈ కార్యక్రమం చేపడుతున్న ప్రాక్టీలీలు నిర్ణీత పథకప్రకారం పనిచేస్తున్నాయనీ, కొన్ని పని మీదపడుచుని పని చేస్తున్నాయని అన్నారు.

ఎలక్ట్రానిక్సులో భారతదేశం విశేషంగా పురోగతిని సాధించింది. అన్ని రంగాలలో కంటే ఈ రంగంలో పురోగతి ఎక్కువగా జరిగింది. ఎలెక్ట్రానిక్సు ఉత్పత్తి, ఖర్చు పనికి పనికి మధ్య తగ్గిపోయింది అని మంత్రి అన్నారు.

త్రివిధ సాయుధ దళాల ప్రతినిధులు, ఆర్థిక శాఖ ప్రతినిధులు తదితరులు సభ్యులుగా ఉండే ఆర్డినెన్సు కర్మాగారాల బోర్డు ఏర్పాటు చేయబోతున్నట్లు కూడా ఆయన ప్రకటించారు.

విడిభాగాలను తయారు చేసే హిందూస్థాన్ ఎరోనాటిక్సు విభాగాన్ని లక్నోలో ఏర్పాటు చేయాలని రక్షణశాఖ నిర్ణయించింది. అర్జున తరగతి రాడార్, ఫ్లై క్రాఫ్ట్ పరికరాలను ఉత్పత్తి చేయటానికి ఘజియాబాద్‌లో ఒక కర్మాగారం ఏర్పాటు చేయాలని భారత్ ఎలెక్ట్రానిక్సు సంస్థ నిర్ణయించింది. రక్షణ పరికరాలు ముఖ్యంగా నైమానిక పరికరాలు దేశీయంగానే తయారు కావాలని శ్రీ మిత్రా స్పష్టం చేశారు.

20 రక్షణ ఉత్పత్తి కర్మాగారాలు

దేశంలో ప్రస్తుతం 20 రక్షణ ఉత్పత్తి కర్మాగారాలు ఉన్నట్లు శ్రీ మిత్రా తెలిపారు. మరో రెండు కర్మాగారాలు నిర్మాణ దశలో ఉన్నాయి. ఈ 22 కర్మాగారాల నిండు రక్షణ దళాలకు అవసరమైన పరికరాల ఉత్పత్తి స్వయం సమృద్ధి సాధించినట్లు చెప్పవచ్చు, అని ఆయన పేర్కొన్నారు.

విమానంలో లోపం వలనే యాంటోవ 24 కుళూరులో హెచ్. ఎఫ్-24 విమానం తరచు పోవటం దేశంలోని ఫైలట్ కెప్టెన్ డాక్టర్ మంజేశ్వరన్ మరణించిన విషయం తెలిసిందే. ఈ విషయంపై ఇప్పుడు ఎలా తెలియజేశారు.

ఆయన ప్రకారమే లాంకల ఉత్పత్తి కర్మాగారం పనిచేస్తున్నదని కూడా మంత్రి తెలియజేశారు.

ప్రయోగ రంగం గురించి మంత్రి ప్రస్తావిస్తూ ప్రభుత్వ రంగానికే ప్రాధాన్యత ఇస్తున్నామని ప్రయోగాలు రంగం ఆంక్షలు వ్యతిరేకత రేపుతాయి అన్నారు. గత రెండు సంవత్సరాలలో 42 కోట్ల రూపాయల విలువ గల ఆర్డర్లు ప్రయోగాలు రంగానికి అప్పగించినవి. మరో 15 కోట్ల రూపాయల ఆర్డర్లు త్వరలో అప్పగిస్తున్నట్లు శ్రీ మిత్రా అన్నారు.

భారతదేశపు ఆర్డినెన్సు కర్మాగారాలలోనే ఉత్పత్తులు 1961-62లో 50 కోట్ల రూపాయల నుండి ప్రస్తుతం సుమారు రు 200 కోట్ల రూపాయలకు పెరిగినట్లు మంత్రి అన్నారు.

భారత రక్షక దళాలను స్వయం సమృద్ధి చేయుటకు రాకెట్ ప్రొపల్షన్ బాలిస్టిక్ తయారీ కేంద్రం ఏర్పాటుకు అనుమతి ఇచ్చినట్లు మంత్రి వెల్లడించారు.

సాక్ష్యంగా టేప్ రికార్డ్

సుప్రీంకోర్టు అనుమతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28: శ్రీ వి. వి. గిరి ఎన్నిక కేసు విచారణ సందర్భంలో సుప్రీం కోర్టులో సమర్పించిన టేప్ రికార్డర్ సంభాషణ సాక్ష్యంగా చెల్లుతుందని కోర్టువారు నిన్న ఆదేశాలు జారీ చేశారు.

వాదోపవాదాలు విని తుది తీర్పు యిచ్చే లోగా తాత్కాలికంగా టేప్ రికార్డర్ సంభాషణను సాక్ష్యంగా వాడటానికి లోగడ కోర్టు అనుమతి యిచ్చి వున్నది.

పోలీసువారం యీ అంశంపై వాదోపవాదాలు విన్న తరువాత కోర్టు పై నిర్ణయానికి వచ్చింది.

శ్రీ గిరి తరపున సాక్ష్యం చెప్పిన శ్రీ జగత్ నారాయణ (ఎం. పి)తో తాము జరిపిన సంభాషణను టేప్ రికార్డర్‌పై రికార్డు చేశారు శ్రీధర్ కోర్టులో వివరించారు.

కోవల్ పారీ అధిరోహకజట్టు

ఇద్దరు భారతీయ అధికారుల మృతి

తింపు, ఏప్రిల్ 28: కోవల్ పారి శిఖరాన్ని యీ నెల 24వ తేదీన అధిరోహించిన బృందంలో తప్పిపోయినట్లుగా పేర్కొనబడిన ఇద్దరు భారత వైమానిక అధికారులు మరణించి ఉండవచ్చని యిక్కడికి అందుతున్న సమాచారం వలన తెలుస్తున్నది.

ఎత్తు తగ్గడం వలన లేక పోవటం చేత వారిని వెతుకుటానికి చేసిన ప్రయత్నాలు ఇంత వరకు ఫలించలేదు.

పనికిమాలిన శిరస్త్రాణాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28: భారత ప్రమాణాల సంస్థ (ఐ. ఎస్. ఐ) వారు రూపొందించిన అవసరమైన సమానాల ప్రకారం ఒక వైపేటు ఉన్న 74 శాతం శిరస్త్రాణాలు తయారు చేయబడ్డాయి, ఇవి ఎట్టి పనికిమాలినవైనట్లు ఇటీవలగా 4.88 లక్షల రూపాయలు అయింది.

ఈ శిరస్త్రాణాల సైజు చాలా పెద్దది లేదా చిన్నది. వీటి ధరలు ఎవరికీ నచ్చలేదు. పబ్లిక్ అక్కౌంటుల్సు 10వ నివేదికలో ఈ విషయాలు వెల్లడించి నివేదికను లోక్‌సభకు సమర్పించారు.

ఆడపిల్లల పెళ్లిళ్లకై పట్టి అగబాట్లు పడాలో కళ్లారా చూడండి!
మరొక మరపురాని చిత్రం!
పెళ్లికూతురు
నిర్మాత పి. బాబ్జీ దర్శకత్వం వి. రామచంద్రరావు B.A. (Hons)
తప్పక చూడండి! రాత్రి ఆట
MOULIS

మార్కెట్ ధరలు

హైదరాబాదు మార్కెట్

హైదరాబాద్, ఏప్రిల్ 28:
శ్రీ కె. జయప్రకాశరావు అండ్ కంపెనీ ఉస్మాన్‌గంజ్, హైదరాబాద్,

తెల్ల జొన్నలు	83—85
చప్పి జొన్నలు	58—60
పచ్చ జొన్నలు	62—64
పసుపు	367—370
కందులు	110—116
ఎర్రకందులు	95—100
పెసలు	100—112
మినుములు	100—111
శనగలు	105—106
ఉలవలు	45—46
బెల్లము	36—55
నజ్జలు	56—57
తుమ్మదలు	50—51
మొక్కజొన్నలు	62—65
మిర్చి	435—530
చింతపండు	135—200
దుంపగడ్డ	155—175
ఉల్లిగడ్డ	26—32
గోధుమలు	85—110
కుసుమలు	127—129
నువ్వులు	250—290
ఇలాతి పలుకు—పెద్దది	250—260
ఆముదాలు	128—129
పెద్ద కందిపప్పు	140—150
చిన్న కందిపప్పు	133—140
పెసర పప్పు	138—145
పెసర పప్పు	135—144
శనగపప్పు	121—122
ధరిశనగపప్పు	116—118
ఉసిరిపప్పు	135—200
ఇలాతికాయ	135—140

వెండి ధరలు:
సముద్రాల రామప్పలుగారి సంస్థ
1. వెండిధర 1 కిలో 510—00
2. వెండిధర 10 గ్రాములు 5—25

బొంబాయి మార్కెట్

బొంబాయి, ఏప్రిల్ 28: నిన్న బొంబాయి మార్కెట్‌లో క్లోజింగ్ వేళ ధరలు ఈ విధంగా వున్నాయి.

వెండి

రెడి	502—521.50

బంగారము

స్పాట్ బంగారము	186—50
	186—00
సిల్వర్	162—00

వర్తకం

బెంగాలీదేశ	351—386—00
దొల్లేర	440—520—00
జాలిలా	492—520—00
విజయబోట్	575—606—00

నూనె గింజలు

వాయిదా వ్యాపారం

ఆముదాలు - జూన్	130—62
అవిసె - ఏప్రిల్	176—25

వేరుసెనగ

బోల్డు-రెడి	113—00
నిజాం	114—00
కోరమాండల్	118—00
క్వాలిటి	116—00
నూనె	49—75

అవిసె

చిన్న	85—00
పెద్దది	87—50
నూనె	38—75

ఆముదాలు

నిజాము	67—00
బొల్డు	66—00

ఆముదం

మొదటిపట్టు	34—25
కంట్రోలింగ్	30—00

బియ్యాలు

రెడి	295—00
పి	560—00
జాలి	590—00

కిరాణా

మెంథాల్	147—00
పిడరుసం	8800—00
కర్పూరం	31—00
లవంగాలు	1630—00
కొబ్బరినూనె	625—00

నూళ్లు

కాటన్ నూలు		
ముడిపట్టు	100—	19—94
	120—	16—53
	150—	15—02
పెంపకపట్టు	100—	19—43
	120—	16—47
	150—	15—20

పంచదార ధరలు

పి.	181—00
ఎ.	179—00

Printed and Published for Nagamaras Rao Estates Private Ltd., by Nagamaras Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada. Editor S. Sivadhu Prasad. Phone: Vijayawada 3667 & 3226.

రేపే! విడుదల!

ఈ దిగువ కేంద్రాలలో ఉదయం ఆటతోటా ప్రారంభం.....
ఉదయం 9-30 గంటలకు

విజయవాడ	...	జైహింద్ టాకీస్
విశాఖపట్టణం	...	రాజ్యేశ్వరి కళామందిర్
విశాఖపట్టణం	...	అలంకార్
కాకినాడ	...	పద్మనాభ టాకీస్
రాజమండ్రి	...	విజయా టాకీస్
గుంటూరు	...	హరిహరమహాల్
నెల్లూరు	...	విజయమహాల్
విజయనగరం	...	శ్రీకృష్ణ సినిమా
ఏలూరు	...	విశ్వశాంతి థియేటర్
తెనాలి	...	వీనస్ పిక్చర్ ప్యాలెస్
గుడివాడ	...	శ్రీ వెంకటేశ్వర థియేటర్
భీమవరం	...	శ్రీనివాసమహాల్
మచిలీపట్టణం	...	శ్రీ నవకళ
శ్రీకాకుళం	...	శ్రీ ఆంజనేయ టాకీస్
ఒంగోలు	...	శ్యాంప్రసాద్ టాకీస్
చీరాల	...	గోపాలకృష్ణా టాకీస్
బాపట్ల	...	శ్రీ వెంకటేశ్వర థియేటర్
తణుకు	...	వీరనారాయణ టాకీస్
అమలాపురం	...	కమలేశ్వర టాకీస్
తాడేపల్లిగూడెం	...	శ్రీకృష్ణ బాలాజీ టాకీస్
పాలకొల్లు	...	గజలక్ష్మి ప్యాలెస్
బొబ్బిలి	...	శ్రీ కృష్ణా టాకీస్
పార్వతీపురం	...	పద్మశ్రీ పిక్చర్ ప్యాలెస్
మండపేట	...	సూర్యా పిక్చర్ ప్యాలెస్
అనకాపల్లి	...	శ్రీ రామకృష్ణా పిక్చర్ ప్యాలెస్
కర్నూలు	...	విక్టరీ టాకీస్
కడప	...	కృష్ణా పిక్చర్ ప్యాలెస్
అనంతపురం	...	వెంకటేశ్వర టాకీస్
బళ్ళారి	...	ప్రభాత్ టాకీస్
ప్రొద్దుటూరు	...	చాంద్ పిక్చర్ ప్యాలెస్
కదిరి	...	రాధికా పిక్చర్ ప్యాలెస్
తిరుపతి	...	ఐ. ఎస్. మహాల్
చిత్తూరు	...	గురునాథ్ టాకీస్
హైదరాబాద్	...	అశోక్
హైదరాబాద్	...	అప్సర
సికింద్రాబాద్	...	అలంకార్
వరంగల్	...	నవీన్
నిజామాబాద్	...	విజయ
ఖమ్మం మెట్	...	వెంకటలక్ష్మి
మహబూబ్‌నగర్	...	రాధాకృష్ణ

పద్మశ్రీ నటరత్న
N.T.రామారావు
సమర్పించు
జోతి సినీ సిండికేట్
పెత్తందార్లు
నిర్మాత U.విశ్వేశ్వరరావు B.Sc. దర్శకత్వం C.S.రావు B.A. (Hons)
సంగీతం: K.V.మహదేవన్, కెమెరా: G.K.రాము, మాట: T.P.మహారథి
JOTHEE